నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 25, మే 2023 | 16 పేజీలు




## వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన సీఎం కెసిఆర్

ఆరోగ్య తెలంగాణయే ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం

రూ. 1.56 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం నిర్మాణం




16 లో..

# అన్నదాతల ఆవేదన ...!

# దండుకుంటున్న మిల్లర్లు

- ఆందోళనకు గురవుతున్న అన్నదానలు
- చేతులెత్తేస్తున్న అధికారులు
- గ్రామాల్లో నిలిచిపోతున్న ధాన్యం తూకాలు
- కల్లాల వద్ద కష్టాల పాలవుతున్న కర్షకులు



గుండాల, ప్రభాత వార్త : ఆరుగాలం చమటోడ్చి పండించిన వరి ధాన్యాన్ని మిల్లర్లు అడ్డగోలుగా అందినకాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దోచుకుంటున్నారన్న ఆరోపణలు సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా గుండాల మండలంలోని కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఎన్నో వ్యయప్రయాసాలు ఎదుర్కొని తూకం వేసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడానికి మిల్లర్లు సవాలక్ష కొర్రీలు పెడుతున్నారు. తాలు, తరుగుల పేరుతో బస్తాకు రెండు కిలోల చొప్పున క్వింటాలుగా 5 కిలోలు చొప్పున జబర్దస్త్‌గా ముక్కుపిండి రైతుల ధాన్యాన్ని దండుకుంటున్నారని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు రోజు కుప్పలు తెప్పలుగా వెళుతున్న పట్టించుకొనే నాధుడే కరువయ్యారని ఈ ప్రాంతంలోని వ్యవసాయ రైతాంగం మండిపడుతుంది. ఈ సమరసీయులను విసివి వేశారు. క్వింటాలకు 5 కిలోల చొప్పున వరి ధాన్యాన్ని కటింగ్ చేస్తే తాము రెక్కలు ముక్కలుగా

వివరాలు 2 లో..

# రైతులకు అందని రాయితీ పరికరాలు

- సంప్రదాయ సాగు విధానంతో నష్టాలు
- నేడు యంత్రాలు లేకుండా సాగు చేయలేని పరిస్థితి
- సుమారు ఐదేళ్లుగా అందని రాయితీ పరికరాలు
- రైతులకు తప్పని ఇబ్బందులు
- అప్పులపాలవుతున్న రైతులు



చిట్యాల రూరల్, మే 24 ప్రభాతవార్త : వ్యవసాయ యాంత్రీకరణ పథకాలను ఒక్కొక్కటిగా నీరుగారుస్తూ రైతుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లుతుంది. ప్రస్తుత కాలంలో యంత్రాలు లేకుండా వ్యవసాయం చేయలేని పరిస్థితి నెలకొంది. దీనికి తోడుగా వ్యవసాయ కూలీల కొరత బాగా వేధిస్తుంది. ఒక వేళ కూలీలు దొరికినా రోజు రూ. 500లకు పైగానే కూలీ ఇవ్వాల్సివస్తుంది.

2లో...

# సర్పంచ్‌లు హర్షం

బిల్లులు రాక అవస్థలు పడ్డ సర్పంచ్‌లు

పెండింగ్ నిధుల విడుదలకు ప్రభుత్వం నిర్ణయం

నడిగూడెం, ప్రభాతవార్త : భారత రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు కల్పించారు. గ్రామానికి ప్రథమ పౌరుడు సర్పంచ్. రిజర్వేషన్స్ పుణ్యమా అవకాశం వచ్చిందని ఎన్నికల్లో పోటీ చేశారు. సర్పంచ్‌గా గెలిచి ప్రజాసేవ చేయాలని అనుకున్నారు. దేశాభివృద్ధికి పల్లె సీమలే పట్టుగొమ్మలు. పల్లె సీమలను అభివృద్ధి బాటలో నిలిపి అందరి ఆదరాభిమానాలను ప్రశంసలను పొందాలనుకున్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవ చేసే అధికారం అందరికీ రాదు. ఈ నేపథ్యంలో ప్రజా సేవ చేయడంలో ఉన్న ఆనందం అంతా ఇంతా కాదు. ప్రజలు ఎన్నో ఆశలతో నమ్మకం, విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపిస్తే వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదనే ఉద్దేశ్యంతో నిధులు వచ్చినా రాకపోయినా గ్రామాల్లో పనులు


2లో...

# ప్రైవేట్ టీచర్లపై అడ్మిషన్ల కత్తి

పిల్లలను చేర్పిస్తేనే కొనసాగింపు, జీతం పెంపు అంటూ నిబంధనలు

ఇంటింటికి తిరుగుతున్న భోదన, భోదనేతర సిబ్బంది

ప్రైవేట్ కార్పోరేట్ యాజమాన్యాల తీరుతో



నల్లగొండ టౌన్, ప్రభాతవార్త : ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న భోదన, భోదనేతర సిబ్బంది మెడపై కత్తి అడ్మిషన్స్ అనే కత్తి వేలాడుతుంది. 2023-24 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు భారీగా చేయాలంటూ యాజమాన్యాలు తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేస్తున్నాయి. అడ్మిషన్ల సంఖ్యను బట్టి వచ్చే విద్యా సంవత్సరంలో జీతాల చెల్లింపు, ఇంక్రిమెంట్లు, ఉద్యోగ భద్రత ఉంటాయని టీచర్లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. టార్గెట్ పెట్టి మానసిక క్షోభకు గురి చేస్తున్నారని

2లో...

# రైతులకు అందని రాయితీ పరికరాలు

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో చివరకు రైతులకు అప్పులే మిగులుతున్నాయి.

**అధిక ధరలకు కొనుగోలు చేయడంతో నష్టాలు:** మండల వ్యాప్తంగా సుమారు 16 వేల మంది రైతులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గతంలో రోటోవేటర్లు, కల్టివేటర్లు, తైవాన్ పంపులు, ట్రాక్టర్లు, టార్పాలిన్ కవర్లు రాయితీపై అందజేసే వారు. ప్రస్తుతం వారికి రాయితీపై ఏ రకమైన పరికరాలు అందడం లేదు. సంప్రదాయ విధానంలో సాగు చేసి నష్టాల పాలవుతున్నారు. కొందరు రైతులు అధిక ధరలకు పరికరాలు కొనుగోలు చేసి నష్టపోతున్నారు. సహకార సంఘాలలో టార్పాలిన్ కవర్లను కూడా అధిక ధరకు రైతులకు అందిస్తున్నారు. అవి కూడా సక్రమంగా అందడం లేదు. 2017-18వ సంవత్సరంలో వ్యవసాయశాఖ ద్వారా ట్రాక్టర్లను పంపిణీ చేశారు. ఆ తరువాత ప్రభుత్వం నుండి ఎలాంటి రాయితీ యంత్రాలను అందజేయలేదు.

**రాయితీ పరికరాలు వెంటనే అందించాలి: అచ్చిన శ్రీను, రైతు, గుండ్రాంపల్లి**



నేను చాలా కాలంగా తైవాన్ పంపు కోసం ఎదురు చూశాను. ఇటీవల అప్పు చేసి అధిక ధర పెట్టి ప్రైవేట్‌గా దుకాణంలో కొన్నాను. చిన్న, సన్నకారు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రాయితీ పరికరాలను వెంటనే అందజేసి ఆదుకోవాలి.

**ప్రభుత్వం నుండి వచ్చిన వెంటనే అందిస్తాం: పగిడిమర్రి గిరిబాబు, మండల వ్యవసాయాధికారి**



ప్రస్తుతం వానాకాలం సీజన్‌కు ప్రభుత్వం నుండి ఎలాంటి రాయితీ పరికరాలు, యంత్రాలు రాలేదు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం నుండి రాయితీ పరికరాలు వచ్చిన వెంటనే రైతులకు అందజేస్తాం.

# ప్రైవేట్ టీచర్లపై అడ్మిషన్ల కత్తి

మొదటి పేజీ తరువాయి

టీచర్లు వాపోతున్నారు. నల్లగొండ, చండూరు, మిర్యాలగూడ తదితర పట్టణాల్లోని ప్రైవేట్, కార్పోరేట్ స్కూల్స్, కళాశాలల్లో అనేక మంది బోధన, బోధనేతర సిబ్బంది పనిచేస్తుండగా దాదాపు అందరికీ అదే పరిస్థితి. ఎండను సైతం లెక్కచేయకుండా ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ ఐదు నుండి పది అడ్మిషన్లు చేయాలి. అదే కార్పోరేట్ స్కూల్స్‌లో పనిచేసే వారు 30 నుండి 40 వరకు చేయాల్సిందే. దీంతో ఎండను సైతం లెక్క చేయకుండా టీచర్లు ఇంటింటికి వెళుతూ మీ పిల్లలను మా స్కూల్స్‌లో చేర్పించండి అంటూ తల్లిదండ్రులను బతిమిలాడుతున్నారు. ఇప్పుడే అడ్మిషన్ చేయించుకుంటే ఫీజులో రాయితీ కూడా ఇస్తామని చెప్పారు.

అడ్మిషన్ ఫామ్‌లో సంతకం చేసే వరకు పేరెంట్స్‌ను వదలడం లేదు. మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించడం నాణ్యమైన బోధన అందిస్తాం ఫలితాలు చూడండి అంటూ కరపత్రాలు చూపుతున్నారు. అంతటితో ఆగకుండా తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు తీసుకుని వారికి రోజుకు నాలుగైదుసార్లు ఫోన్లు చేస్తున్నారు. సెలవు రోజుల్లో వెళ్లాల్సిందే. రోజూ 10 నుండి 12 గంటలు పని చేయాలని, సెలవు రోజైనా, ఆదివారాలు, జాతీయ సెలవులు కూడా స్కూల్‌కు వెళ్లాల్సిందే అంటూ రాకుంటే జీతం కట్ చేస్తామంటూ సిబ్బందిని బెదిరిస్తున్నారు. కార్పోరేట్ సిబ్బందికి, ఉపాధ్యాయులకు ఇబ్బందులు తప్పడం లేదు.

ప్రైవేట్, కార్పోరేట్ సంస్థల్లో విద్యా సంస్థలు అడ్మిషన్ పేరుతో టీచర్లను మానసికంగా వేధిస్తున్నారు. చాలా విద్యా సంస్థల్లో జీతాలు సరిగ్గా ఇవ్వడం లేదు. కరోనా కారణంగా రెండేళ్లుగా పాఠశాలలు, కళాశాలలు మూతపడడంతో చాలా మంది వివిధ పనులు చేసుకుంటున్నారు.

ఉన్న టీచర్లు అధ్యాపకులకు అడ్మిషన్లు తప్పనిసరి కావడంతో ఇబ్బందులు పడడం తప్పడం లేదు.

కుటుంబ పోషణ కష్టంగా ఉన్న ఉపాధ్యాయులు మేనేజ్‌మెంట్ పెట్టిన ఆంక్షలకు తలొగ్గి నిత్యం ఒత్తిడికి గురవుతున్నారు. అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. కనీసం సెలవు దినాలను కూడా ఇవ్వడం లేదు. అధికారులకు తెలిసిన ఏమీ చేయలేని దుస్థితిలో ఉన్నారు.

# అన్నదాతల ఆవేదన

మొదటి పేజీ తరువాయి

చేసుకుని పండించిన శ్రమకు ఫలితం దక్కకుండా పోతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితి ఈ మండలంలో అనేకం ఉన్నారు. ప్రధానంలో మిల్లుల వద్ద తరుగు పేరిట బస్తాకు రెండు కిలోల చొప్పున బజర్దస్త్‌గా కట్టింగ్ చేస్తున్న విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళినా సమస్య పరిష్కారంలో మాత్రం మార్పు కనిపించడం లేదని పలువురు అన్నదాతలు ఆరోపిస్తున్నారు. కొంతమంది మిల్లర్లు నిజాయితీగా ప్రభుత్వం నిర్దేశించిన లక్షాల మేరకు వచ్చిన ధాన్యాన్ని సకాలంలో దిగుమతి చేస్తున్న మరిన్ని మిల్లు యజమానులు మాత్రం దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న చందంగా తరుగు, తాలు గింజల పేరుతో క్వింటాలకు 5 కిలోల చొప్పున ధాన్యాన్ని దోచుకుంటున్న సంఘటనపై కొంత మంది రైతులు తిరగబడి తమ ప్రభుత్వానికి ఎగుమతి చేయాల్సిన తూకం రావడం లేదని మీ దాన్నే మా కొద్దంటూ లారీల నుండి దిగుమతి చేయకుండా రోజుల తరబడి నిలుపుదల చేస్తుండడంతో గత్యంతరం లేక అన్నదాతలు మిల్లర్ల చేతులు పట్టుకుని దాని నెంబర్ దింపించుకోవాల్సిన దుస్థితి ఈ ప్రాంతంలో నెలకొన్నది. జిల్లా వ్యాప్తంగా గత నెల చివరి వారం నుండి ధాన్యం కొనుగోలు ప్రారంభించినప్పటికి నేటికి అనేక కొనుగోలు కేంద్రాల్లో స్థానం ధాన్యం ఎగుమతి చేయలేకపోయినా సంఘటనలు ఉన్నాయి. ఇది ఇలా ఉంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 968 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో నల్గొండ జిల్లాలో 346, సూర్యాపేట జిల్లాలో 296, యాదాద్రి భువనగిరి జిల్లాలో 326 చొప్పున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. నల్గొండ జిల్లాలో ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిండగా 5.24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అదే సూర్యాపేట జిల్లాలో 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు సుమారు 2.84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉండగా 2.8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది. గుండాల మండలంలోని 16 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకాలు వేస్తున్నప్పటికీ తూకం వేసిన బస్తాలు రోజులు తరబడి ఎగుమతికి నోచుకోకుండా పోతుండడంతో తూకం వేసిన వస్తాలు ఎండకు ఎండుతూ వానకు తడుస్తుండడంతో మొలకలు ఎత్తుతున్న సంఘటన ప్రాంతంలో ఉన్నాయి. దీనికి అంతటి ప్రధాన కారణం మిల్లుల వద్ద రోజుల తరబడి దిగుమతికి వచ్చిన ధాన్యాన్ని దించుకోకపోవడమే. తీసుకుపోయిన ధాన్యం లోడు నాలుగు రోజులు గడిస్తే తప్ప ధాన్యం దిగుమతి చేయలేని పరిస్థితి దాపురించడంతో తాను ఎలా లారీలను కొనుగోలు కేంద్రం వద్దకు పంపగలుగుతానని తమ గోడును రైతులు వెళ్లబోసుకోకతప్పడం లేదు. ఉరిమే ఉరుములను చూసి అన్నదాతలు లభోదిబోమంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతులు ధాన్యాన్ని సకాలంలో దిగుమతి చేసుకోకుండా శఠగోపం పెడుతున్న మిల్లు యజమానులపై జిల్లా ఉన్నతాధికారులు ఏ మేరకు స్పందించి ఎటువంటి కొరడా ఝులిపిస్తారోనని అన్నదాతలు వెయ్యికళ్ళతో ఎదురుచూస్తున్నారు. లారీల కొరతను తీర్చడానికి స్పష్టమైన మార్గదర్శకాలను ఏ మేరకు జారీ చేస్తారో వేచి చూడాల్సిందే...

# సర్పంచ్‌లు హర్షం

మొదటి పేజీ తరువాయి

కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టినా నిర్ణయించిన గడువులోగా పూర్తి చేసేందుకు శత విధాలా ప్రయత్నిస్తున్నారు. అధికారుల నుండి మాట రాకుండా ప్రజల విశ్వాసం కోల్పోకుండా ముందుగా పెట్టుబడి పెట్టి అయినా పనులు చేపట్టారు గ్రామపంచాయితీ సర్పంచ్‌లు. 2019, ఫిబ్రవరిలో గ్రామపంచాయితీ ఎన్నికలు జరిగాయి. సర్పంచ్‌లుగా గెలుపొందిన తరువాత రెండు సంవత్సరాల పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టారు. ఆ తరువాత బిల్లులు రాక నానా అవస్థలు పడ్డారు. ప్రభుత్వం కూడా గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టి నిధులు విడుదల చేసింది. స్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, సెగ్రిగేషన్ షెడ్లు, పాఠశాలల భవనాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులను పూర్తిగావించేందుకు సర్పంచ్‌లు ఎంతగానో కృషి చేశారు. అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు చేపట్టిన పరిస్థితులు కూడా ఉన్నాయి. గత సంవత్సరన్నర కాలంగా బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్నారు. ఆగ్రహం కట్టలు తెంచుకుంది. సర్పంచ్ పదవులకు రాజీనామాలు చేసేందుకు సైతం కొందరు సర్పంచ్‌లు సిద్ధమయ్యారు. కొందరు సర్పంచ్‌లు పరిస్థితులు అనుకూలించక మనస్తాపానికి గురై రాష్ట్రంలో అక్కడక్కడా సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు లేకపోలేదు. తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరగడం, చేసిన పనులకు బిల్లులు రాకపోవడం, ట్రెజరీల్లో ఫ్రీజింగ్‌లు పెట్టడం తదితర సమస్యలు సర్పంచ్‌లను వెంటాడాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయకపోతే అధికారులు నోటీసులు ఇవ్వడం, పనులు పూర్తి చేస్తే బిల్లులు రాకపోవడం లాంటి పరిస్థితులు సర్పంచ్‌లను కుంగదీశాయి. బిల్లులు చెల్లించాలని ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించి చివరకు నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. బిల్లులు వచ్చినప్పుడే చూద్దాములే అని రెండు చేతులు దగ్గర పెట్టుకుని కూర్చున్నారు. గ్రామాల్లో వీధిలైట్లు కూడా వేయలేని పరిస్థితి. జనాభాకనుగుణంగా మల్టీపర్పస్ వర్కర్లు లేక గ్రామాల్లో పారిశుద్య ఇతర పనులు నత్తనడకన సాగడం తదితర ఇబ్బందులు సర్పంచ్‌లను అయోమయానికి గురి చేశాయి. ఈ నేపథ్యంలో గ్రామపంచాయితీలకు వివిధ పనులకు సంబంధించి రూ. 1190 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు అధికారులతో జరిగిన భేటీలో మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావులు నిధుల విడుదల విషయమై చర్చించారు. పెండింగ్ పనుల నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో సర్పంచ్‌లు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా తీసుకున్న నిర్ణయం తమలో ఉత్సాహాన్ని నింపిందని పలువురు సర్పంచ్‌లు అభిప్రాయపడుతున్నారు. తమకు కూడా ఆర్థిక భారం తగ్గుతుందంటున్నారు. రాష్ట్రంలో 12769 గ్రామపంచాయితీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయితీలు ఉన్నాయి. పెండింగ్ నిధులు విడుదల చేయకపోతే తాము మరింత అప్పుల పాలయ్యేవారిమని పలువురు సర్పంచ్‌లు వాపోతున్నారు. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్‌లో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగనున్నాయని ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తే పెండింగ్ బిల్లుల పరిస్థితి ఏమిటని సర్పంచ్‌లు ఆలోచనలో పడ్డారు. ఈ క్రమంలో పెండింగ్ పనులకు సంబంధించి ప్రభుత్వం రూ.1190 కోట్లు విడుదల చేస్తున్నామని ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు. లాభాలు రాకపోయినా చేసిన పనులకు బిల్లులు వస్తే చాలు అనే అభిప్రాయంతో సర్పంచ్‌లు ఉన్నారు. ప్రస్తుతం ఉన్న సమస్య నుండి బయట పడితే అంతే చాలంటున్నారు. కొత్త పనుల గురించి తరువాత ఆలోచిద్దామనుకుంటున్నారు. పెండింగ్ నిధులు విడుదల చేసినప్పటికీ తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపుకు సరిపోతాయంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ నిర్ణయం సర్పంచ్‌లను పెద్ద అఘాధం నుండి బయట పడవేసినంత పని అయిందని చెప్పక తప్పదు. వెంటనే బిల్లులను ట్రెజరీల ద్వారా పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు సర్పంచ్‌లు కోరుతున్నారు.

**ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం: దేవబత్తిని వెంకటనర్సయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు**



గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ నిధులు విడుదల చేయడం హర్షణీయం. ఫ్రీజింగ్ వల్ల కొంత కాలంగా ఇబ్బందులు ఎదురైనప్పటికీ ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో సర్పంచ్‌లు ఉపశమనం పొందారు. సర్పంచ్‌ల పదవీ కాలం కూడా ముగియ వస్తున్న నేపథ్యంలో పెండింగ్ నిధులు విడుదల చేయడం ఊరటనిచ్చింది. గత నాలుగేళ్లుగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులన్నీ విజయవంతంగా పూర్తి చేశాం. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశాం.

# చివరిగింజ వరకు కొనుగోలు చేస్తాం

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**కట్టంగూర్, మే 24 ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా చివరి గింజవరకు కొనుగోలు చేయడం జరుగుతుందని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఈదులూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్బంగా పలువురు రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులను ధాన్యం కొనుగోలు విషయంలో దళారుల బారినుంచి కాపాడటం కోసం ప్రభుత్వమే స్వచ్ఛందంగా కొనుగోలు కేంద్రాల ద్వారా, ఐకెపి కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులనుంచి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు ఆందోళన చెందొద్దని, ప్రతీ ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. ఈ సందర్బంగా కొనుగోళ్ల వేగవంతం చేయాలని అధికారులను, మిల్లర్లను ఆయన ఆదేశించారు. ఎమ్మెల్యే చిరుమర్తి వెంట ఎంపిపి జెల్ల ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, నార్కట్‌పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, నకిరేకల్ జడ్పీటిసి మాద ధనలక్ష్మినగేష్‌గౌడ్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, ఎంపిటిసి తవిడబోయిన భవాణి, ఇప్పలపల్లి శ్రీను, దేవరకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నార్తులను ఆదుకోవడంలో ఆణిముత్యం పగడాల

మర్రిగూడ, మే 24 ప్రభాతవార్త

అనాధలు, అన్నార్తులు, నిరుపేదలు, అనారోగ్యం ఉన్న వారు ఎవరైనా అన్నా మమ్ములను ఆదుకోవాలని పిలిచినా తక్షణమే ఆదుకునే ఒకే ఒక వ్యక్తి చాకలి ఐలమ్మ సినిమా నిర్మాత, మర్రిగూడ మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన పగడాల ముత్యాలు అలియాస్ ముత్తు. మర్రిగూడ మండలానికి వన్నెతెచ్చి చుట్టుపక్కల ఉన్న జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో సేవ చేసే భాగ్యం ఆ దేవుడు కల్పించాడనేది వాస్తవం. నిరుపేదల పట్ల క్షణం ఆలోచించకుండా అన్నార్తుల పట్ల అరక్షణం ఆలోచించకుండా చదువుకునే పిల్లల మధ్య నేనున్నానంటూ సాయం చేసే దయాగుణం పగడాల ముత్యాలు కలిగి ఉన్నాడనడంలో అతిశయోక్తి లేదు. ఆయన నుండి పదులు, వేలు, లక్షల స్థాయిలో సాయం పొందిన వారిని అడిగితే చెబుతారనేది వాస్తవం. ఆయన చేసే పని రియల్టర్, బిల్డర్ మాత్రమే. అందులో వచ్చిన లాభాలతో పేదలను ఆదుకోవడమే ఆయన జీవిత



లక్ష్యం. ఇలాంటి వ్యక్తి మండలానికి ఒక్కరు, జిల్లాకు నలుగురు వంతున ఉన్నట్లయితే పేదలు, నిరా భగ్యులు ఎంతో ఆదరాభిమానాలతో జీవిస్తారని ప్రజల విశ్వాసం. ఈ సందర్భంగా మండల పరిధిలోని శివన్నగూడ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి ముగ్గురు ఆడపిల్లలు అనాధలయ్యారు. ఆపదలో ఉన్నటువంటి వారిని చేరదీసి నిత్యావసర వస్తువులు, బట్టలు, ఇళ్ల నిర్మాణం, విద్యాభ్యాసం పూర్తి అయ్యేంత వరకు, వారి పెళ్లిళ్లు కూడా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బుధవారం సదరు బాలికలకు మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులకు రూ. 15 వేలు, ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున దుస్తులు, చెప్పులు, రేకులతో గృహ నిర్మాణం, దాని చుట్టూ ప్రహారీ, ఇంట్లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయించారు. ప్రతి నెలా నిత్యావసర సరుకులు ఇప్పిస్తానని హామీ ఇవ్వడంతో పాటు చదువు పూర్తి అయ్యేంత వరకు ఫౌండేషన్ సహకరిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు చనిపోయిన నాటి నుండి పెద్దమ్మాయి దినసరి కూలీగా మారి ఇద్దరి చెల్లెల్లను చదివించుకుంటూ కాలం గడుపుతున్నారు. విషయం తెలుసుకున్న పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

చిట్యాల రూరల్, మే 24 ప్రభాతవార్త



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన ఏనుగు బాల్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చె ందారు. బుధవారం మృతుని నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహగౌడ్ హాజరై బాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కాటం సత్తయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, దేవాలయ మాజీ చైర్మన్ గోలి గణేష్, వార్డు సభ్యులు ఏనుగు పద్మారెడ్డి, అంతటి శోభారాజు, నాయకులు కర్నాటి మల్లారెడ్డి, మారగోని యాదయ్య, ఏనుగు సుధాకర్‌రెడ్డి, కూరాకుల సురేష్, గోలి మహేష్, వీరమల్ల మల్లేష్, అంశల శ్రవణ్, ఆరూరి పాండు, చెరుకు నరేష్, కంచుకొమ్ముల శివ, కూరాకుల సుధీర్, మేడి రాజు, మేడి సాయి, చిరగోని శ్రీశైలం, ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి, రూపని అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విలయతాండవానికి బొప్పాయి రైతు విలవిల

మర్రిగూడ, మే 24 ప్రభాతవార్త

ప్రకృతి విలయ తాండవానికి బొప్పాయి రైతు కొప్పుల విఠల్‌రెడ్డి విలవిలలాడారు. వ్యవసాయ భూమిని నమ్ముకుని సాగు చేసిన రైతుకు అకాల వర్షం, గాలి వాన, వడగండ్ల వర్షం కారణంగా పంట దెబ్బతిని రైతు ఆశలు అడియా శలయ్యాయి. పంట దెబ్బతిని నష్టపోయినప్పటికీ సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరపకపోవడం విచారకరం. మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన మేటిచందాపురం గ్రామ సర్వే నెంబర్ 156లో మూడున్నర ఎకరాల్లో రూ. 5.50 లక్షల వ్యయంతో బొప్పాయి తోట సాగు చేశాడు. ఈ నేపధ్యంలో పంట చేతికందే సమయంలో అకాల వర్షం, వడగండ్ల వానతో చెట్లు కూలిపోయి మూడున్నర ఎకరాల్లో సాగు చేసిన పంట నామరూపాలు లేకుండా పోయింది. ఈ విషయమై స్థానిక ఉద్యాన వనశాఖ, పంచాయితీ కార్యదర్శి, తహసీల్దార్‌కు ఫిర్యాధు చేసినప్పటికీ క్షేత్ర స్థాయి



పరిశీలన చేయకపోవడం ఎంత వరకు సమంజసమని భాదిత రైతు భోరున విల పించాడు. ప ంట దెబ్బతినడంతో పెట్టుబడులతో కలిపి సుమారు రూ. 12 లక్షల వరకు నష్టం సంభవించడంతో కుటుంబం బజారున పడే పరిస్థితులు దారి తీశాయి. అయినప్పటికీ ఇప్పటి వరకు సంబంధిత అధికారులు విచారణ నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉందని లెంకలపల్లి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ తక్షణం ప్రకృతి విలయతాండవంతో మండలంలో, గ్రామంలో అనూహ్యంగా ఏర్పడిన వాతావరణ పరిస్థితుల్లో ప్రభుత్వానికి విన్నవించి రైతులను ఆదుకోవాల్సి న దుర్ధినం ఏర్పడిందని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఏది ఏమైనప్పటికీ సంబంధిత ఉద్యానవన శాఖ అధికారిణి శ్వేత, పంచాయితీ కార్యదర్శి ఉమ, తహసీల్దార్ దేవులపల్లి వెంకటేశ్వర్లు, రెవిన్యూ శాఖ అధికారులు విచారణ నిర్వహించి కుటుంబ పోషణకు కావాల్సి న, జీవిత లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ఆర్థిక సహాయం అందజేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# అందుబాటులోకి స్వర్గపురి రథం

చిట్యాల, మే 24 ప్రభాతవార్త

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వర్గపురి రథాన్ని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామ్‌దుర్గారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు పందిరి గీత రమేష్, జమాండ్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డి, పూలమ్మ చిన్న మల్లయ్యయాదవ్, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు సిలివేరు శేఖర్, పొన్నం లక్ష్మయ్య, బొర్రారెడ్డి, దాసరి నరసింహ, కోనేటి ఎల్లయ్య, జగిని భిక్షంరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


## PUBLIC NOTICE

**THE GENERAL PUBLIC ARE HEREBY INFORMED THAT,** in view dispute in respect of joint family properties i.e. 1) land bearing Survey No.9 admeasuring Ac.12-04 gts situated at Padamatipally Village, Devarakonda Mandal, Nalgonda District, bounded by North: Land Eppala Ramulu; South: Land Dasari Ambaiah; East: Land of K. Sathaiah; West: Land in Survey No.9 part; 2) Land bearing Survey No.13 admeasuring Ac.6-17 gts situated at Padamatipally Village, Devarakonda Mandal, Nalgonda District, bounded by North: Land in Survey No.12 part; South: Land in Survey No.17 and 18; East: Land in Survey No.19 part; West: Land in Survey No.14 part, My client namely Smt. Medidoddi Laxmamma W/o. Late Papaiah R/o. Kistrampally Village, Chinthapally Mandal, Nalgonda Dist had field a partition suit vide OS No. 654/2023 on the file of Junior Civil Judge, at Devarakonda against one Korponi @ Thotapallly Sathaiah and others and in the said suit the Hon'ble Court was pleased to grant interim order in IA No. 1203 of 2023 restraining the Defendants from alienating the above said lands, during the pendency of above said civil suit and the same is subsisting. My client came to know that, inspite of passing the interim order, said of Junior Civil Judge, at Devarakonda against one Korponi and othersare trying to alienate the same in favour of third parties behind back my clients with fabricated documents and suppressing the pendency of civil suit and existence of interim order.

Hence, the general public are hereby warned that, NOT TO DEAL without proper enquiry in respect of above said lands in any manner, inspite of this public notice, if any person(s) deals with the same, they are doing with their own risk.

**SCHEDULE A PROPERTY**

All that the land bearing Survey No.9 admeasuring Ac.12-04 gts situated at Padamatipally Village, Devarakonda Mandal, Nalgonda District, bounded by North: Land Eppala Ramulu; South: Land Dasari Ambaiah; East: Land of K. Sathaiah; West: Land in Survey No.9 part.

**SCHEDULE B PROPERTY**

All that the land bearing Survey No.13 admeasuring Ac.6-17 gts situated at Padamatipally Village, Devarakonda Mandal, Nalgonda District, bounded by North: Land in Survey No.12 part; South: Land in Survey No.17 and 18; East: Land in Survey No.19 part; West: Land in Survey No.14 part.

**Gokavaram Ramchander Rao**
**Advocate**
H.No.10-1-74/2, Srnivasanagar
Lingojiguda, Karmanghat
Hyderabad - 500035
**Cell : 8977882895**


# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

## దేశం గర్వించేలా తెలంగాణలో సంక్షేమ పథకాలు
## పేదల గడపల్లో వెలుగులు నింపే కంటివెలుగు
## సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు
## రామలక్ష్మిపురం గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిపి చింతా కవితరాదారెడ్డి



కోదాడ రూరల్, మే 24, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రామలక్ష్మిపురం గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి చింతా కవితారాదారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి చింతా కవితారాదారెడ్డి మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రదానం అంటారు కంటి చూపులేనిదే ఏమీ చేయలేము అలాంటి కంటి సమస్యతో ఆర్థిక లేమితో ప్రజలు పడుతున్న అవస్థలు గమనించి ముందు చూపుతో కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా బడుగు బలహీనవర్గాలకు అండగా నేనున్నా అంటూ అన్ని రకాలుగా అండదండలు అందిస్తూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా ముందుచూపుతో పరిపాలన చేస్తూ ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ కంటిచూపు కోల్పోయిన వారికి, దృష్టిలోపం ఉన్నవారికి భరోసా కల్పించడానికి అలాంటి వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి చేపట్టిన బృహత్తర కార్యక్రమమే కంటి వెలుగు కార్యక్రమాన్ని ఇట్టి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్య సాధనకు కృషి చేయాలని నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నేతృత్వంలో ప్రతీ సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేయాలని ఎక్కడా నిర్లక్ష్యం వహించ కుండా ప్రజలకు అందుబాటులో ఉండి కంటివెలుగు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ప్రజలంతా ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాముల మస్తాన్, సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ అన్నెం బుచ్చమ్మ వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్‌రెడ్డి, వార్డు సభ్యులు పాముల సుమలత, మండల యూత్ అధ్యక్షులు అన్నెం వెంకట్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు అన్నెం అంజిరెడ్డి, ఎంపివో తుమ్మల నాగేశ్వర్‌రావు, బిఆర్ఎస్ నాయకులు అన్నెం వెంకట్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ ఎఎన్ఎం జీవమ్మ, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ప్రజా గర్జనకు తరలిరావాలి

*నల్లగొండ టౌన్, మే 24 ప్రభాతవార్త*



కేంద్రంలో మోదీ ప్రభుత్వం దేశ సంపదను సంపన్న వర్గాలకు దోచి పెడుతూ సామాన్య ప్రజలపై ధరల భారం మోపుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో బిజెపి మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ ్వర్యంలో ఏప్రిల్ 14 నుండి మే 15 వరకు బిజెపికో హఠావో దేశ్ బచావో పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర, ప్రచార యాత్రలు చేపట్టి ఇంటింటికి సిపిఐ కార్యక్రమం ద్వారా బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న మతోన్మాద విభజన విధానాలు రాజ్యాంగాన్ని బలహీనపరుస్తూ తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టేదుకు గతంలో పెద్ద నోట్లను రద్దు చేసిందని, ఇప్పుడు మోసం చేయడం కోసం రూ. 2 వేల నోట్లను రద్దు చేసిందని విమర్శించారు. దేశంలో, రాష్టంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో జూన్ 4వ తేదీన కొత్తగూడెంలో సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాగర్జనకు జిల్లా నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజాగర్జన బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం నాయకులు పల్లా దేవేందర్‌రెడ్డి, లొడంగి శ్రవణ్‌కుమార్, తీర్పరి వెంకటేశ్వర్లు, పబ్బు వీరస్వామి, బంటు వెంకటేశ్వర్లు, ఆర్. అంజయ్యచారి, గిరి, రమ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

*మునగాల, మే 24 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక స్వంత రాష్టంలో నిత్య కళ్యాణం పచ్చని తోరణాలతో తెలంగాణ ప్రాంతమంతా విరాజిల్లుతుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి, అభయాంజనేయస్వామి, కనకదుర్గ మాతల దేవాలయంలో విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ఆయన కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. గ్రామ దేవతలు గ్రామ సంరక్షకులు అన్నారు. ఊరి భౌగోళిక పరిమాణం , ఊరి నిర్మాణంపై ప్రజలందరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని తెలిపారు. అందులో భాగంగానే ఆడపడుచులను సైతం పిలుస్తారని, ఊరిలోని వారంతా ఐకమత్యంగా ఉండాలని, ఊరి బాగు కోసం ప్రతి ఒక్కరు ఆలోచించాలనేది దీని వెనుక ఉన్న ప్రధాన ఆంతర్యమన్నారు. తెలంగాణ రాష్టంలో ఆలయాలకు మహర్ధశ వచ్చిందన్నారు. సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ విశేష కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్టంలోని ఆలయాల అభివృద్ధి కోసం, పునర్నిర్మాణం కోసం టిఆర్ఎస్ సరా ్కరు కృషి చేస్తుందన్నారు. ప్రత్యేక రాష్టం ఆవిర్భవించిన తరువాత ఆలయాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, జడ్పీటీసి నల్లపాటి ప్రమీల శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, మాజీ జడ్పీటీసి కోల ఉపేందర్, వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రమా శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి పథకం పేదింటి బిడ్డలకు వరం

### ముఖ్యమంత్రి సహాయనిధి

### అభాగ్యులకు కొండంత అండ

*మునగాల, మే 24 ప్రభాతవార్త*



పేదింటి ఆడపడుచుల కళ్యాణం తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో మేనమామగా ఉంటూ వారి కళ్యాణానికి ముఖ్యమంత్రి కెసిఆర్ అండగా ఉంటూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌లు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మండలంలోని 154 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి ్ర, షాదీముబారక్ పథకాల కింద 1.54,17,864 విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అదే విధంగా 21 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ. 6,77,500 విలువ గల చెక్కులను భాదితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయనిధి పేదలకు అభాగ్యులకు కొండంత అండగా ఉంటుందన్నారు. అనారోగ్యానికి గురై ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు సీఎం కెసిఆర్ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద ఆర్థిక సహాయం అందజేసి ఆర్థికంగా ఆదుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్టంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అగ్రస్థానంలో ఉందన్నారు. అనంతరం లబ్దిదారులందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుంకర అజయ్ కుమార్, ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, జడ్పీటీసి నల్లపాటి ప్రమీల శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్, తహసీల్దార్ జవహర్‌లాల్, పంచాయితీరాజ్ డీఈ పాండునాయక్, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి చట్ట రక్షణ కోసం మరో ఉద్యమం

*మునగాల, మే 24 ప్రభాతవార్త*



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు ప్రధాని మోదీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అఖిల భారత వ్యవసాయ కారిమక సంఘం ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గణపవరం, తిమ్మారెడ్డిగూడెం గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి ఉపాధి హామీ చట్టం అమలు తీరుపై కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుపిఎ 1 ప్రభుత్వంలో పోరాడి సాధించుకున్న చట్టాన్ని మోదీ రెండవసారి అధికారంలోకి వచ్చాక ఈ చట్టంలో అనేక మార్పులు తీసుకువచ్చి అంతిమంగా బడ్జెట్ కుదించి ఈ పథకాన్ని క్రమంగా కూలీలకు దూరం చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర బడ్జెట్‌లో రూ. 2.50 లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం రూ. 65 వేల కోట్లను మాత్రమే కేటాయించారని విమర్శించారు. వామపక్షాల ఒత్తిడి వలన దేశంలో సాధించుకున్న ఈ చట్టాన్ని నీరు గార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఉపాధి చట్ట రక్షణ కోసం జరిగే ఉద్యమంలో వ్యవసాయ కూలీలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడంతో పనిదినాలు పడిపోతున్నాయని, కూలీలు పనులు లేక వలసలు పోతున్నారన్నారు. వ్యవసాయ కూలీలకు పనులు కల్పించేందుకు జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించి రోజు వారీ వేతనం రూ. 600 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం జరిగే పోరాటంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షుడు ముల కలపల్లి రాములు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు వెలిదె పద్మావతి, సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, సోమపంగు జానయ్య, పఠాన్ మైబెల్లి, నందిగామ సైదులు, ఆరె రామకృష్ణారెడ్డి, దోసపాటి భిక్షం, ముల్కలపల్లి సైదులు, రావులపెంట వెంకన్న, ఉపాధి హామీ కూలీలు, మేట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

*నడిగూడెం, మే 24 ప్రభాతవార్త*



మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన నడిగూడెం పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొల్లు రామారావు కుమారుడు జనార్ధన్‌రావు మృతి చెందడంతో బుధవారం శ్రీరంగాపురంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. జనార్ధన్‌రావు చిత్రపటానికి కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, వనపర్తి శిరీష లక్ష్మీనారాయణలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, గుండు శ్రీనివాస్, వీరంరెడ్డి లింగారెడ్డి, యుగంధర్‌రెడ్డి, అనంతుల మహేష్, రామనర్స య్య, దుస్స వెంకటేశ్వర్లు, దున్నా ప్రవీణ్ పాల్గొన్నారు.

## గీత వృత్తిదారులకు ప్రభుత్వం అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తుంది

### సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు

*కోదాడ రూరల్, మే 24, ప్రభాతవార్త :*



గీత వృత్తిదారులకు ప్రభుత్వం అనేక రకాల ప్రోత్సా హకాలు అందిస్తుందని ఎర్రవరం సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాస్‌రావు అన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కంఠమహేశ్వరస్వామి దేవాలయ పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణానికి లక్ష రూపాయలు నగదును విరాళంగా అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందన్నారు. కంఠమహేశ్వరుని ఆశీస్సులతో గౌడు కులస్తులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పెండెం శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులు బెల్లంకొండ నాగయ్య, మాజీ సర్పంచ్ భాషబోయిన భాస్కర్‌రావు, గౌడ సంఘం నాయకులు బెల్లకొండ వెంకటేశ్వర్లు, రావుల వెంకట్, కొండ అంజి, రామారావు, సైదులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా బహుజన సమాజ్ పార్టీ : అందోజు

**చౌటుప్పల్, మే 24 ప్రభాతవార్త**

పేద, రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, ఉద్యోగుల తరపున బహుజన సమాజ్ పార్టీ రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుందని బిఎస్‌పి నియోజవకర్గ ఇంచార్జీ అందోజు శంకరాచారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామ గ్రామాన క్షత్ర స్థాయిలో బూత్ కమిటీలను ఏర్పాటు చేసుకుని ఉద్యమాలను నిర్వహించాలన్నారు. ప్రతి శనివారం రోజు ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసుకుని ప్రజా సమస్యలపై ఉద్యమ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. అనంతరం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో రైతుల సమస్యలను తెలుసుకుని మాట్లాడుతూ రైతు ప్రభుత్వమని చెబుకునే కనీస అర్హత బిఆర్ఎస్ ప్రభుత్వానికి లేదన్నారు. ఉదయం నుంచి పడిగాపులు కాస్తూ కొనుగోలు



కేంద్రాల్లో ఉన్న రైతులకు కనీసం భోజన సదుపాయం కల్పించలేదన్నారు. ఈ ప్రభుత్వం మిల్లర్ల ప్రభుత్వం తప్పా రైతుల ప్రభుత్వం కాదన్నారు. ఈ సమావేశంలో బిఎస్‌పి నాయకులు సుభాష్ చంద్రబోస్, నియోజకర్గ ప్రధాన కార్యదర్శి కత్తుల నర్సింహా, కత్తుల పరమేష్, పద్మ, మాడ రమేష్, సుక్క లింగస్వామి, కత్తుల నర్సింహా, దానయ్య, దోనూరి కృష్ణారెడ్డి, సత్యనారాయణ తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోళ్లను పూర్తిగావించాలి

**నడిగూడెం, మే 24 ప్రభాతవార్త**

ఐకెపి కేంద్రాల్లోని ధాన్యం కొనుగోళ్లను వెంటనే పూర్తిగావించాలని జిల్లా బిజెపి వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. అకాల వర్షాలు, ఈదురుగాలులకు ఐకెపి కేంద్రాల్లోని ధాన్యం తడిచి రైతులు నష్టపోతున్నందున వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. జిల్లాలోని నాగారం, తిరుమలగిరి, అర్వపల్లి, ఆత్మకూరు(ఎస్) తదితర మండలాల్లో గత నెల, ఈ నెలలో వచ్చిన అకాల వర్షాలు, ఈదురుగాలులకు ధాన్యం తడిచి ముద్దైందన్నారు. లారీల కొరత కారణంగా ఎగుమతులు చేయడంలో ఆలస్యమవుతుందన్నారు. తరుగు పేరుతో రైతులను నష్టపరుస్తున్నారన్నారు. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారన్నారు. వెంటనే అధికారులు ఐకెపి కేంద్రాల్లోని ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు కోరారు.

## భువనగిరికి విజిట్ వీసా మీద వచ్చిన పైసల శేఖర్‌రెడ్డి : గూడూరు

**బీబీనగర్, మే 24 ప్రభాతవార్త**

భువనగిరికి విజిట్ వీసా మీద వచ్చిన ఎమ్మెల్యే పైసల శేఖర్‌రెడ్డిని ఈ సారి డిపోర్ట్ చేయడానికి భువనగిరి ప్రజలు సిద్ధంగా ఉన్నారని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. బీబీనగర్ పట్టణం లో అసంపూర్తిగా నిర్మింతమైన డబుల్ బెడ్ రూం ఇండ్లను బుధవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 11 మంది లబ్దిదారులకు డ్రా పద్దితి ద్వారా అసంపూర్తిగా ఉన్న బడుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించి ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి చేతులు దులుపుకున్నారన్నారు. వెంటనే అసంపూర్తిగా మిగిలియున్న ఇండ్లను పూర్తి చేయాలన్నారు. నియోజవకర్గంలో ఇండ్లు అసంపూర్తిగా మిగిలిపోవడానికి ఎమ్మెల్యే నిర్లక్ష్యమే కారణమన్నారు. నియోజవకర్గంకు చెందిన వ్యక్తి పైళ్ల కాదని, అందుకే ఈ నియోజవకర్గంపై ప్రేమ చూపడం లేదన్నారు.



నియోజకవర్గంలో రియల్ వ్యాపారంలో పెట్టుబడి పెట్టడం తప్పా మరో విషయంపై శ్రద్ధ చూపడం లేదన్నారు. ఎమ్మెల్యేగా 9 ఏళ్ల కాలంలో పేద ప్రజలకు ఎన్ని ఇండ్లు నిర్మించారో తెలపాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి స్థాయిలో నిర్మాణాలు చేపట్టి ప్రజలకు అందించాలన్నారు. లేని పక్షంలో బిజెపి ఆద్వర్యంలో ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, రాజేందర్, లాలయ్య తదితరులున్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో మిగిలిన ధాన్యం తక్షణమే తరలించాలి: దైద రవీందర్

**నకిరేకల్, మే 24, ప్రభాతవార్త:**



నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూర్, నార్కట్‌పల్లి, చిట్యాల, రామన్నపేట మండలాల రైతుల 30శాతం యాసంగి ధాన్యం ఇంకా కొనుగోళ్ళు పూర్తి కాకుండా కల్లాల్లోన్నే ఉన్నది. ఎండకు ఎండుతూ, అకాల వర్షాలకు తడుస్తూ అరిగోస పడుతున్న రైతుల నిరీక్షణకు ప్రభుత్వం స్వస్తి కొనుగోళ్ళు వేగవంతం చేయాలి. కొన్న ధాన్యం మిల్లుల వద్ద దిగుమతి సమస్య తీవ్రంగా ఉన్నది దీంతో లారీల కొరత ఏర్పడుతుంది. దిగుమతి సమస్యపై స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని మిల్లుల యజమానులతో మాట్లాడి తొందరగా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలి. లారీల సమస్య లేకుండా కల్లాలు ఖాళీ చేసి రైతులను ఇంటికి పంపాలని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన స్థానిక ఎమ్మెల్యేను రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ డిమాండ్ చేశారు.

## ఉపాధి కూలీలకు చేసిన పనులకు పే స్లిప్పులు ఇవ్వాలి

**బీబీనగర్, మే 24 ప్రభాతవార్త**



సంవత్సరాలు గడిచినా చేసిన పనికి పే స్లీప్పులు ఇవ్వడం లేదని తెలంగాన వ్యవసాచయ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహా ఆరోపించారు. బుధవారం రాఘవాపురంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాది పనులు చేపట్టిన పనుల వద్ద కూలీలతో మాట్లాడుతూ ఏడాది నుంచి గుంతలు తీసి చెట్లు నాటామని, చెరువులో మట్టి తీసిన కూలీల డబ్బులు ఇప్పటి వరకు చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా వారం వారం ప్లే స్లిప్పులు ఇచ్చి పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. పనులు చేపట్టిన ప్రాంతాల్లో కూలీలకు కనీస వసతులు కల్పించడం లేదన్నారు. ఎండల తీవ్రతకు కూలీల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. ఈ నెల 25న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర సదస్సుకు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ కొండమడుగు రమేష్‌తో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ కో-ఆర్డినేటర్ సంతోష, సంఘం మండల ఉపాధ్యక్షులు ఎల్లంల సత్యనారాయణ, నాయకులు ఎర్రోళ్ల రంజిత్, అంబటి నరసమ్మ, పెంటమ్మ, లక్ష్మమ్మ, లావణ్య, హేమలత, మమత, పద్మ, నాగమని, పుణ్యావతి, యాదమ్మ, నరసమ్మ, అనసూయ, బొందమ్మ, జయమ్మ, శ్రీశైలం తదితరులున్నారు.

## జీలుగు,జనుము విత్తనాల అమ్మకాల ప్రారంభం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

కోరుట్ల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ అవరణలో సబ్సిడి జీలుగు,జనుము విత్తనాల అమ్మకాన్ని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సబ్సిడి విత్తనాలను రైతులు సద్వియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,మండల వ్యవసాయ అధికారి నాగమణి,బిఅర్ఎస్ మండల,పట్టణ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్,అన్నం అనీల్,పీఎసీఎస్ చైర్మెన్ ఎలిశెట్టి భూమరెడ్డి,కౌన్సిలర్ ప్రభాకర్,ఎఈఓ నరేష్,సంధ్య,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకట్ స్వామి

**కేతేపల్లి, మే 24, ప్రభాతవార్త :**



కేతేపల్లి మండలంలోని బొప్పారం గ్రామానికి చెందిన దుర్గం ప్రకాశ్ అంజమ్మల ఏకైక కుమారుడు దుర్గం ప్రవీణ్ స్వప్నల వివాహం వల్లభాపుర్ ఎక్స్ రోడ్‌లోని స్నేహ ఫంక్షన్‌హాల్ జరగగా అట్టి వివాహానికి పిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్‌స్వామి పిఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం జలందర్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు టంగుటూరి సైదులు గౌడ్, గుండె లింగయ్య, మామిడి నాగయ్య, దుర్గం నాగయ్య, దుర్గం మల్లేశ్, దుర్గం విజయ్, గుండె శ్రీనివాస్, కాటెపల్లి వెంకన్న తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పిడుగుపాటుకు గురై తండ్రి మృతి తనయుడికి గాయాలు

**సంస్థాన్‌నారాయణపురం, మే 24 ప్రభాతవార్త**



పిడుగుపాటుకు గురై తండ్రి మృతి చెంది, తనయుడికి గాయాలైన సంఘటన బుధవారం సర్వేల్ గ్రామ పంచాయతీలోని మర్రిగూడెంలో చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మర్రిగూడెంకు చెందిన ఎల్లంకి శేఖర్(40) ఉదయం వ్యవసాయ భూమిలో ట్రాక్టర్ దున్నేందుకు వెళ్లాడు. అదే సమయంలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం పడటంతో శేఖర్, అతడి కుమారుడు ఎల్లంకి ప్రణవ్, సోదరుడు వెంకటేష్‌తో కలిసి పక్కనే ఉన్న పూరి గుడిసెలోకి వెళ్లారు. ఉరుములు, మెరుపులతో పిడుగు పడటంతో శేఖర్ అక్కడిక్కడే మృతి చెందాడు. అతడి తనయుడు, సోదరుడికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

**సంస్థాన్‌నారాయణపురం, మే 24 ప్రభాతవార్త**



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాల క్రమబద్ధీకరణకు ఆదేశాలు జారీ చేయడం పట్ల సిఎం కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ బుధవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఆద్వర్యంలో స్థానిక ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, సర్పంచులతో కలిసి సిఎం కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మైలా యాదవరెడ్డి, జక్కర్తి పాపయ్య, ఒగ్గు గణేష్, పానుగోతు పాండు, కార్యర్శులు జిపాండు, మమత, సుభాష్, కె.నరేష్, తన్నీరు వెంకటేశ్వర్లు, సతీస్, శ్రీనివాస్, గంగరాం, శ్రీశైలం, చంద్రశేఖర్‌రెడ్డి, జి.సువర్ణ, వినయ్, దశరథ, రఫి, ఊషయ్య, మహబూబ్ తదితరులున్నారు.

## ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలు

**హుజూర్‌నగర్ మే 24 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా చేపట్టిన మున్సిపాల్టీపరిధిలోని 26వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్య క్రమాలు ఆర్ఆర్ఆర్ సెంటర్లను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, కమీషనర్ వెంకటేశ్వర్లు జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్ట్యా పురపాలకసంఘం పరిధిలోని అన్ని వార్డుల్లో డ్రైనేజీల పూడిక తీసి, రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించిప్రజలకు ఇబ ్బంది లేకుండా చూడాలని, ఆర్ఆర్ఆర్ సెంటర్ల నుండి సేకరించిన బట్టలు, బొమ్మలు, చెపు ్పలు, పుస్తకాలు వంటి పొడివ ్యర్థాలను పారేయకుండా వాటిలో ఉపయోగపడే వాటిని పేదలకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. సేకరించిన బట్టలను, బొమ్మలను వార్డులో నివసిస్తున్న పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఈఈ రాజశేఖర్, వార్డు ఆర్పీలు, వార్డుప్రజలు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో ఘనంగా దేవాలయాల వార్షికోత్సవాలు

## - మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

*గరిడేపల్లి, మే24 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన గరిడేపల్లిలోని గుండాలమిట్ట గుండాలమ్మ దేవాలయం, స్థానిక శివాలయంలో బుధవారం వార్షికోత్సవ ఉత్సవాలను ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాల్లో ధ్వజస్తంభ ప్రతిష్ట జరిగి ఏడాది కావటంతో వార్షికోత్సవ ఉత్సవాలను నిర్వహించారు. ఈఉత్స వాల్లో భాగంగా దేవాలయాలకు పెద్ద ఎత్తున మహిళలు బోనాలను తీసుకొచ్చారు. మొదట బోనాలను ఎత్తుకొని మహిళలు పొను గోడు క్రాస్‌రోడ్డు నుంచి కల్మల్‌చెర్వు క్రాస్‌రోడ్డు మీదుగా గుండాలమ్మ దేవాలయానికి ఊరేగింపుగా చేరుకున్నారు. తీసుకొచ్చిన బోనాలను గుండాలమ్మ తల్లికి నైవేద్యంగా అందిచారు. శివాలయంలో శివలింగానికి ఘటాభిషేకం నిర్వహించారు. రామాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. శివాలయంలో గణపతిపూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అఖండదీపాస్థాపన, మండపా వాహన, పంచామృతాభిషేకం, గ్రామ ప్రజలచే సమస్రాధిక ఘటాభిషేకం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గుండాలమిట్టలో ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్ర జలందరిని గుండాలమ్మ తల్లి చల్లగా చూడాలని, తాను చేస్తున్న నియోజకవర్గ అభివృద్ధిని గుండాలమ్మ తల్లి దీవించాలని కోరారు. గుండాలమ్మ తల్లి ఆశీస్సులతో మరింత అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, మాజి మార్కెట్‌కమిటి ఛైర్మన్ కడియం వెంకటరెడ్డి, సర్పం చ త్రిపురం సీతారాంరెడ్డి, ఎంపిటిసి కడియం స్వప్న, బండా నర్సి రెడ్డి, కడియం సైదిరెడ్డి, పెండెం ముత్యాలు, మచ్చపోతుల కృష్ణ, కొలిపాక నారాయణ, కుక్కునూరి గౌతమ్, వీరయ్య, నాగరాజు, హనుమంతరావు, విజయ్‌తో పాట వేదమూర్తులు ఇటువంటి సత్యనారాయణశాస్త్రి, కొంపెల్ల కృష్ణశాస్త్రి శివాలయకమిటి ఛైర్మన్ నలజాల రామారావు, ఆలయ కమిటి సభ్యులు, పలువురు గ్రామపెద్దలు, గ్రామస్తులు తదితరులు పా ల్గొన్నారు.





# రైతులకు మేలు చేయటమే ప్రభుత్వ ఆశయం

## - సూర్యపేట జిల్లా కలెక్టర్ వెంకటరావు

*మేళ్ళచెరువు మే 24 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో ఉన్న ప్రైవేట్ గోదాంలను బుధవారం సూర్యపేట జిల్లా కలెక్టర్ వెంకటరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు మేలు చేయడమే ప్రభుత్వ ఆశయమని అన్నారు. రైతులు పండించిన వరిధాన్యంను వెంట వెంటనే ప్రభుత ్వం ఖరీదు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అట్టి ధాన్యంను నిల్వ చేసేందుకు ప్రైవేట్ గోదాంలను పరిశీలిస్తున్నామని అన్నారు. తదుపరి స్థానిక నర్స రీని, అంగన్‌వాడీ కేంద్రాలను, తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. తదుపరి కందిబండ గ్రామంలో ప్రాథమిక ఉపఆరోగ్యకేంద్రం భవనం నిరి ్మంచేందుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార ్య క్రమాలలో అధికారులు రాంపతి, వాగ్యా, నాగేశ్వరరావు, వాసుదేవరావుతోపాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్యాలయం నూతన భవనమునకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శానంపూడి

*మేళ్ళచెరువు మే 24 ప్రభాతవార్త*



మండలంలోని రామాంజనేయతండాలో రూ.20 లక్షల నిధులతో గ్రామ పంచాయితీ కార్యాలయ భవన నిర్మాణంచేసేందుకు శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమాలను హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నానని తెలిపారు. అన్ని గ్రామపంచాయితీ కార్యాలయాలకు భవనాలు నిర్మించేందుకు ఏరా ్పట్లు చేస్తున్నామన్నారు. అయ ్యప్ప దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని అభిషేక కార్యక్రమాలలో పాలొ న్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం - పారేపల్లి శేఖర్‌రావు

*గరిడేపల్లి, మే24 ప్రభాతవార్త*

ప్రజాసమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు విమర్శించారు. గరిడేపల్లిలోని ఎమ్మెస్ భవన్‌లో బుధవారం జరిగిన సిపిఎం జనరల్‌బాడీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కులాలు,మతాల పేరుతో బిజెపి ప్రజలను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. ఇటువంటి మతవాద రాజకీయాలు ప్రజల్లో చాలాకాలం నిల్వవనటానికి కర్ణాటకలో బిజెపి ఓటమి అద్దంపడుతుందన్నారు. ప్రజలకు ద్రోహం చేసే ప్రభుత్వాలు, నిరుద్యోగ సమస్యను పరిష్కరించని వారు చాలాకాలం ప్రజల్లో ఉండరని తెలిపారు. కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తు ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా అమ్ముతున్నారని, కాంట్రాక్టర్ల చేతిలో దేశాన్ని పెట్టారని దీనిని కాపాడుకోవాల్సిన



బాధ్యత ప్రజలపై ఉందని ఇది ఎర్రజెండాకే సాధ్యమవుతుందన్నారు. రాబోయే రో జుల్లో ఎర్రజెండ రాజ్యం వస్తుందన్నారు. రైతాంగానికి సబ్సిడీలు ఎత్తివేసి కార్పోరేట్ శక్తులకు వేలకోట్ల రూపాయలు మాఫి చేస్తున్నారని ఆరోపించారు. రెండువేల రూపాయల నోట్లు ఎందుకు తెచ్చారో, ఇప్పుడు ఎందుకు రద్దుచేశారో ప్రజలకు వివరించాలని, పేదవాళ్లకు 17లక్షలు ఇస్తామని చెప్పి చివరికి ప్రజల నెత్తిన శఠగోపం పెట్టారని ఆదాని, అంబానీల చేతిలో కీలు బొమ్మగా కేంద్రప్రభుత్వం తయారైందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాలు చేసి ఈప్రభుత్వాలను ప్రజా కోర్టులో దోషులుగా నిలబెడతామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ కార్యదర్శి షేక్ యాకూబ్, నాయకులు మీసాల మట్టయ్య, పటాన్ మహబూబ్‌అలీ, యామగాని వెంకటేశ్వర్లు, దోసపాటి బిక్షం, బొమ్మకంటి అంజయ్య, అంబటి బిక్షం, యానాల సోమయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి హరీష్‌రావు పర్యటనను విజయవంతం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మే 24 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలకేంద్రంలో ఈనెల 26న బిఆర్‌ఎస్‌పార్టీ ఆధ్వర్యంలోనిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనం కార్య క్రమంలో రాష్ట్ర వైద్య, ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు పాల్గొంటారని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 30 సంవత్సరాలుగా జరగని అభివృద్ధి మూడున్నర సంవత్సరాల కాలంలోనే జరిగిందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర ్గంలోని హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాల్టీకేంద్రాలలో బస్తీదవాఖానా, గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ ్యకేంద్రం నిర్మాణ పనులకు మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. అనంతరం మట్టపల్లి లక్షి ్మనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం



మఠంపల్లి మండలకేంద్రంలో బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు పాల్గొంటారన్నారు. తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా ఉన్నాయని, జూన్ 2నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు 21రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. మతాలు, కులాల ముసుగులో బిజెపి,కాంగ్రెస్ పార్టీలు రాజకీయం చేస్తున్నాయని, ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా చేపడుతున్న పథకాలు దేశవ్యాప్తంగా అందించడం కోసమే బిఆర్‌ఎస్ అవతరించిందన్నారు. తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని, 26న జరిగే మంత్రి హరీష్‌రావు పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి ఎంపిపి ముడావత్ పార్వతి కొండానాయక్, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కార్యదర్శి బెల్లంకొండ అమర్, ముఖ్య నాయకులు కెఎల్‌ఎన్.రెడ్డి, కడియం వెంకటరెడ్డి, కడియాల రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాలొ ్గన్నారు.

# పరిసరాల పారిశుద్ధ్యం పాటించాలి

*హుజూర్‌నగర్‌రూరల్ మే 24 ప్రభాతవార్త*



మండలంలోని వేపలసింగారం గ్రామపంచాయితీ కార్యాలయంలో ఆరోగ్యశిబిరం, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల వైద్యాధికారి డాక్టర్.సన మాట్లాడుతూ పరిసరాల పారిశుద్ధ్యం ద్వారా ప్రజలు మెరుగైన ఆరోగ్యం పొందవచ్చున్నారు. ఇంటి చుట్టూ నీటి నిల్వలుఉన్నచో దోమలవ్యాప్తి జరిగి మలేరియి, డెంగ్యూ, బోదకాలు, మెదడువాపు వంటి వ్యాధులు వ్యాపిస్తాయని, ఇంటిచుట్టుపక్కల కుండలు, టైర్లు, జాడీలు, డిస్పోజల్‌గ్లాస్‌లు లేకుండా చూడాలన్నారు. వారానికి ఒకరోజు డ్రైడే పాటించి నీటితొట్లు, డ్రమ్ములు, ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను కడిగి ఆరబెట్టాలని సూచించారు. గ్రామంలో కొత్తగా జ్వరాలు నమోదు కాలేదని 8 మంది రక్తనమూనాలు సేకరించి జిల్లా కేంద్రానికి పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి, మండల ఆరోగ్య విస్తరణాధికారి ప్రభాకర్, పిహెచ్‌ఎన్ నూర్జహాన్, ఉదయగిరి శ్రీను, పెండెం నాగమణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన లాలు నాయక్

దేవరకొండ,24,మే,ప్రభాతవార్త:

చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారంబిజెపి కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ దేవరకొండ నియోజకవర్గ సీనియర్ నాయకులు కేతావత్ లాలు నాయక్ సందర్శించారు. అనంతరం రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఈ ఏడాది పెట్టుబడులు ఎక్కువ అయి దిగుబడులు తక్కువగా వచ్చిందని, తీరా పంట కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే సకాలంలోప్రారంభించకపోవడంతో అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం తడిసిమొలకెత్తాయని అన్నారు. మిల్లర్లు తాలు, తరుగు, హమాలి, రవాణా చార్జీల పేరిట క్వింటాకు 5కిలోల కటింగ్ చేస్తున్నా రన్నారు. హమాలీల చార్జీలు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని



అన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరుగుతున్నాయని, వేసవికాలం రైతులకు మంచినీటి సౌకర్యం కూడా కల్పించలేదని మండిపడ్డారు. ఎండనక వాననక కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడుతుంటూ కెసిఆర్ ప్రభుత్వం స్పందించడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తేమ శాతం పేరిట రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా కొనుగోలు చేయా లన్నారు. అదేవిదంగా మిల్లర్లను కట్టడి చేయాలని లాలునాయక్ ఈ సందర్భండా డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే రైతులే కెసిఆర్‌కు తగిన బుద్ధిచెబుతారని అన్నారు. ఆయన వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము వెంకటయ్య, చందంపేట మండల అధ్యక్షులు పాతలావత్ ఆంజనేయులు, నేరేడుగొమ్ము మండల అధ్యక్షులు కేతావత్ బహదూర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము వెంకటయ్య, బూతం వాసుదేవ్, నాగిళ్ల అంజి, బోడ రాజు , అనిల్ రైతులు ,తదితరులు ఉన్నారు.

# 27న పబ్బతి అంజనేయస్వామి 13వ వార్షికోత్సవం

హాలియా, ప్రభాతవార్త. మే 24:

అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలోని శ్రీ పబ్బతి అంజనేయస్వామి దేవాలయం 13వ వార్షికోత్సవాన్ని ఈనెల 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు అలయ కమిటీ నిర్వహాకులు కందుల నారాయణరెడ్డి, కందుల రాజేందర్‌రెడ్డిలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా 27వ తేదీ శనివారం ఉదయం గ్రామ భక్తులచే చుర్మబోగ్ బండార్, మధ్యామ్యాం మహాన్నదాన కార్యక్రమం, 28వ తేదీ స్వామివారికి అభిషేకాలు, అకుపూజ, మన్యుసూక్త, హోమం, మధ్యాహ్నం అన్నదానం, 29వ తేదీ ఉదయం అభిషేకాలు, మన్యూసూక్త, హోమాలు, అన్నదానం, 30వ తేదీ అభిషేకాలు, మన్యుసూక్త , హోమాలు పూర్ణహుతి కార్యక్రమాలతో పాటు రివర్స్ అస్పత్రి మిర్యాలగూడ, నల్లగొండ అద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, సాయంత్రం పల్లకిసేవ, ఊరేగింపు, శోభయాత్ర, సాంస్కృతిక కార్యక్రమాలు



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావునా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## మార్కెట్‌లో అభివృద్ధి పనులకు తీర్మాణం : చైర్మన్ జవ్వాజి వెంకటేశం

హాలియా, ప్రభాతవార్త. మే 24:

హాలియా వ్యవసాయ మార్కెట్‌లో 2.84 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు తీర్మాణం చేశామని మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశం అన్నారు. బుధవారం హాలియా వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించిన సాధారాణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఇటీవల మృతి చెందిన మార్కెట్ సెక్యూరిటీ గార్డ్ నడ్డి లింగమ్మకి సంతాపం తెలిపారు. అదే విధంగా పలు అభివృద్ధి పనులపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ అడెపు రామలింగయ్య, గౌరవ సభ్యులు గుంటుక వెంకట్‌రెడ్డి, పార్వతమ్మశంకరయ్య, సురభి రాంబాబు, ఉడుతూరి



శ్రీనివాస్‌రెడ్డి, హరిసింగ్, మస్తాన్ అలీ, మరియమ్మ, హరికృష్ణయాదవ్, రాజేష్‌నాయక్, పొదిల శ్రీనివాస్, ముప్పారపు శేఖర్, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనాథరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామన్న కళ్యాణ కానుక అందజేత

దేవరకొండ,24,మే,ప్రభాతవార్త:



దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో గత 2సంవత్సరాలుగా స్థానిక మైనంపల్లి ఎంపిటిసి కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్ గ్రామంలో సొంత ఖర్చులతో ఆడబిడ్డ వివాహసమయంలో రామన్న కళ్యాణ కానుక 2016 రూపాయలను అందజేస్తున్నారు. కాగా బుధవారం మైనంపల్లి గ్రామం బ్రిడ్జితండా వడిత్య బాలు-లక్ష్మిల కుమార్తె శ్రీలత, స్వామిల వివాహానికి ఎంపిటిసి కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్ హాజరై 2016 రూపాయలను అందజేశారు. కార్యక్రమంలో మైనంపల్లి ఉప సర్పంచ్ వెంకట్, నాయకులు కొర్ర కేస్య నాయక్, దక్కన నాయక్, రాఘవేందర్, మల్లేష్, కిరణ్,గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

పెద్దవూర, మే 24 ప్రభాతవార్త:



రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని హెడ్‌కానిస్టేబుల్ సైదులు అన్నారు. బుధవారం డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీలర్ల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఇవ్వడం ద్వారా మంచి ఆదాయం పొందే అవకాశం ఉంటుంది. నకిలీవి అమ్మితే రైతులు ఇబ్బందులు పడుతారన్నారు. ఇట్టి విషయంలో ప్రతి డీలర్ నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించే విధంగా చూడాలనా ్నరు. ఈ కార ్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం


మఠంపల్లి మే 24 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## షాదిఖానా ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

హాలియా, ప్రభాతవార్త. మే 24:



నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీలో షాదిఖానా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నోముల భగత్ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ముస్లీం మైనార్టీలు పేదింటి అడబిడ్డలకు పెళ్లిళ్లు చేయాలంటే అర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్నారని, షాదికాణా ఏర్పాటు కొరకు నిధులను మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు. దీనికి స్పందించిన మంత్రి తక్షణమే షాదిఖానాకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపిపిల ఫోరం అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

గుర్రంపోడ్, మే24, ప్రభాతవార్త:




కొండమల్లేపల్లిలోని కెఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన వివాహ కార్యక్రమం పాల్వాయి గ్రామస్తులు అయిన గిరి పద్మ యాదయ్య పుత్రిక మౌనిక శేఖర్ గౌడ్ వివాహానికి ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాచిన కొండల్‌రెడ్డి, గిరి శ్రీను, గిరి వెంకటేశ్, చిత్రాల రక్షిత్, వెంకటాపురం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి రోహిణి కార్తె ప్రారంభం

## పక్షం రోజులు తప్పని తిప్పలు

## సూర్యుడు రోహిణి నక్ష త్రంలోకి ప్రవేశం

## రోళ్లు పగులుతాయని నానుడి



**నడిగూడెం, మే 24 ప్రభాతవార్త :** ఈ వేసవిలో జనం ఎండ వేడిమికి అల్లాడుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు నిప్పుల కొలిమిని తలపిస్తుంది. ఒక వైపు ఉక్కపోత, మరో వైపు తీవ్ర ఎండలు జనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. రాష్ట్రంలోని పలుచోట్ల 45 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నోరున్న మనుషులే కిందక మీదకు అవుతుంటే నోరు లేని మూగ జీవాల పరిస్థితి చెప్పనలవి కాకుండా ఉంది. ఉష్ణోగ్రతలు పెరుగుతుంటే జనం అల్లాడుతున్నారు. ఎండలకు ఏమి చేయాలో అర్థం కాక ఏసీలు, కూలర్లకు అతుక్కుపోతున్నారు. మంచి నీళ్ల, కొబ్బరి బోండాలు, శీతల పానియాలకు ఇచ్చిన ప్రాముఖ్యత రోజూ తినే ఆహారానికి ఇవ్వని పరిస్థితి. గత 20 రోజులుగా ఎండ వేడిమికి రహదారులు సైతం నిర్మానుష్యంగా తయారయ్యాయి. ఇళ్ల నుండి బయటకు వచ్చి తొంగి ఎండ తీవ్రతను చూసి తిరిగి ఇళ్లలోనే ఉంటున్న వైనం. ఈ నేపథ్యంలో నేటి నుండి రోహిణి కార్తె ప్రారంభమవుతుంది. రోహిణి కార్తె అంటేనే రోళ్లు పగులుతాయని నానుడి. పక్షం రోజులు పాటు ఉండే రోహిణి కార్తెలో ఎండలు మరింత మండనున్నాయి. దీంతో జనం అప్రమత్తం అవుతున్నారు. జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురి కాక తప్పదు. రోహిణి కార్తెలో సూర్యుడు రోహిణి నక్షత్రంలోకి ప్రవేశించడాన్ని సూచిస్తుంది. నక్షత్రాలు 27. అందులో రోహిణి నక్షత్రం ఒకటి. స ంప్రదాయకంగా సంవత్సరంలో అత్యంత వేడిగా ఉ ండే పక్షం రోజులుగా రోహిణి కార్తె పరిగణించబడుతుంది. ఈ కార్తె వేసవి ముగింపును సూచిస్తుంది. రోహిణి కార్తెలో రైతులు వానాకాలం వ్యవసాయ పనులకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. ఎండలు తీవ్రంగా ఉండనున్నందున కొబ్బరిబోండాలు, మజ్జిగ, పళ్ల రసాలు, నిమ్మ రసం, రాగి జావ వంటివి తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారు. జనం ఏమాత్రం అప్రమత్తంగా ఉన్నా అనారోగ్యానికి గురి కాక తప్పదు. ఎండలో తిరగకపోవడం మంచిది. ప్రతి ఒక ్కరు కాటన్ దుస్తులు ధరించాలి. జంతువులను జాగ్రత్తగా కాపాడుకోవాలి. నీరు లభ్యమయ్యే ప్రాంతాల్లో జంతువులను ఉంచాలి. సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని చూపించనున్నందున ఎండ తీవ్రతకు శరీరం అలిసిపోతుంది. నీరసం వచ్చి అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఉంటాయి. బాటసారుల కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేసి వారి దాహార్తిని తీర్చాలి. అడిగిన వారికి చల్లని నీటిని అందిస్తే పుణ్య ఫలితం దక్కుతుంది. దేశంలో కార్తెల ఆధారంగా వ్యవసాయం చేస్తారు. అశ ్వని కార్తె్లో అడుగు కూడా తడవదు. భరణి కార్తెలో ఎండకు బండలు పగిలిపోతాయి. మృగశిర కార్తెలో ముసలి ఎద్దు కూడా రంకెలేస్తుంది. రోహిణి కార్తెలో ఎండలకు రోళ్లు పగులుతాయని అంటుంటారు. ఒక్కొక్క కార్తె్కు ఒక ప్రాధాన్యత ఉంటుంది. ఈ నెల 25న ప్రారంభమయ్యే రోహిణి కార్తె జూన్ 8న ముగియనుంది. ఆ తరువాత మృగశిర కార్తె ప్రారంభమవుతుంది. రుతుపవనాలు విస్తరించి వర్షాలు కురుస్తాయి. ఏది ఏమైనప్పటికీ రోహిణి కార్తెలో జనం జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు వేగం పెంచండి

## తడిసిన ప్రతి గింజను మద్దతు ధరకే కొనుగోలు చేయాలి

## టెలికాన్ఫరెన్‌ల్లో మంత్రి గంగుల కమలాకర్ అధికారులకు ఆదేశాలు



**భువనగిరి ప్రభాతవార్త:** రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి ఆ ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు పంపించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కలెక్టర్లను, సంబంధిత అధికారులను ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్ల తీరుపై మంత్రి పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ కమిషనర్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్టపోవద్దని ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి గింజలు కొనుగోలు చేసినట్లు ఇంకా ఏమైనా తడిసిన ధాన్యం ఉన్నాట్లయితే మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతన్నలకు భరోసా కల్పించాలని మంత్రి ఆదేశించారు. యాసంగిలో నేటి వరకు గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని అయినప్పటికీ క్షేత్రస్థాయిలో తప్పుడు ప్రచారాలు ప్రతిక్షాలు చేస్తున్నాయని మంత్రి అసహనం వ్యక్తం చేశారు. వివిధ జిల్లాలో రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడికి స్థల సమస్య ఉందని, దీనివల్ల లారీలు తిరగలేక మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి ఆలస్యమవుతుందని, దీనిని నివారించడానికి ప్రత్యామ్నా య తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం విపరీతంగా పెరిగిందని ధాన్యం దిగుబడి ఎక్కువగా వచ్చిందని, రైతుల వద్ద లోడింగ్ అన్ లోడింగ్ సమస్య తలెత్తకుం డా అధిక సంఖ్యలో హామాలీల సంఖ్య లారీల సంఖ్య పెంచుకొని కల్లాలలో ధాన్యం గింజలు ఉండకుండా కొనుగోలు చేసి రైతన్నలకు ప్రభుత్వం అండ ఉంటుందనే భరోసా కల్పించాలని మంత్రి కమలాకర్ రావు అన్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పిండమే లక్ష్యం - ఎమ్మెల్యే శానంపూడి



**గరిడేపల్లి, మే 24 ప్రభాతవార్త :** గ్రామాల్లో ప్రజాఅభివృద్ధికోసం మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో 20లక్షలతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ భవనం పనులను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కెసిఆర్ పాలనలో చిన్నచిన్న ఆవాస గ్రామాలు సైతం గ్రామపంచాయతీలుగా మారాయన్నారు. అటువంటి చిన్న గ్రామపంచాయతీలకు కూడా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.గతంలో లక్ష్మీపురం గ్రామం సర్వారం గ్రామపంచాయతీకి ఆవాస గ్రామంగా ఉండేదన్నారు. కొత్త గ్రామపంచాయతీగా ఏర్పడిందన్నారు. తాను శాసనసభ్యులుగా ఎని ్నకైన అనంతరం అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న చిన్న చిన్న గ్రామపంచాయతీలను మూడు సంవత్సరాల కాలంలో అభివృద్ధి బాటలో పయనింపచేశానని తెలిపారు. చిన్న గ్రామపంచాయతీ అయిన లక్ష్మీపురం గ్రామాని కి పంచాయతీ భవనం నిర్మాణంకోసం 20లక్షలు మంజూరు చేయడం, ఈరోజు నిర్మాణపు పనులను ప్రారంభించుకోవటం సంతోషంగా ఉందన్నారు. గ్రామపంచా యతీ భవన నిర్మాణం కోసం ఉచితంగా స్థలాన్ని అందించిన సర ్పంచు కుసుమ వెంకటమ్మ శ్రీనివాసరెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్, మాజి మార్కెట్‌కమిటి ఛైర్మన్ కడియం వెంకటరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటరమణారెడ్డితో పాటు పలువు రు మండల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన షేక్ సైదులు కుటుంబాన్ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పరామర్శించారు. గరిడేపల్లిలోని గుండాలమిట్ట ప్రాంతినికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రాగిరెడ్డి వెంకటరెడ్డి అనారోగ్యంతో చనిపోవటంతో ఆయన పార్థివదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం సరా ్వరం గ్రామంలో ఇటీవల చికిత్స చేయించుకుని వచ్చిన గ్రామ సర్పంచు నాగిరెడ్డిని ఎమ్మెల్యే సైది రెడ్డి పరామర్శించారు.

# కంటి వెలుగు దేశానికే ఆదర్శం

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**కట్టంగూర్, మే 24 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పందెనపల్లిలో ఏరా ్పటుచేసిన కంటి వెలుగు 2వ విడత కార్యక్రమానికి ఎమ్మెల్యే చిరుమర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ కంటిచూపు సమస్యతో బాధపడేవారు పరీక్షలు చేయించుకుని ప్రభుత్వం అందించే ఉచిత కంటి అద్దాలను పొందవచ్చునని తెలిపారు. ప్రజలఆరోగ్యంపై దృష్టి పెట్టిన ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో అత్యాధునిక పరికరాలను సమకూర్చి మెరుగైన వైద్యం అందిస్తున్నారని, పేదలు తమతమ పనులలో నిమగ్నమై తమ కంటిసమస్యలను పరిష్కరించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న పరిస్థితిని గమనించిన ప్రభుత్వం ప్రజలవద్దకే వెళ్లి కంటిపరీక్షలు నిర్వహించివారి కంటి సమస్యలను పరిష్కరించడంతోపాటు అవసరమైన మందులు, కంటి అద్దాలు అందించాలనే ఉద్దేశ్యంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. 100రోజులుపాటు నిర్వహించనున్న ఈ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, నార్కట్‌పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, నకిరేకల్ జడ్పీటిసి మాద ధనలక్ష్మినగేష్‌గౌడ్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, ఎంపీడీవో పోరెళ్ల సునీత, మండల వైద్యాధికారి డాక్టర్ బి.శ్వేత, బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్, ముప్పిడి యాదయ్య, గాజుల బుచ్చమ్మ, నకిరెకంటి నర్సింహ,దేవరకొండ నరేష్,పులిగిల్ల వెంకన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీసుల దిగ్భంధంలో తిరుమలగిరి

## ఆగ్రహించిన అఖిలపక్ష నాయకులు పోలీసుల కళ్లు కప్పి నిరసన వ్యక్తం చేసిన నాయకులు

**తిరుమలగిరి 24 ప్రభాతవార్త**

అఖిలపక్ష నాయకులు నిరసన కార్యక్రమం చేస్తామని ప్రకటించడంతో బుధవారం ఉదయం నుండే తిరుమలగిరి మండలాన్ని పోలీసులు దిగ్భంధంలోకి తీసుకున్నారు. బిజెపి, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ నాయకులను తమ తమ ఇళ్లలోకి వెళ్లి అరెస్టు చేశారు. కొంతమంది నాయకులు ముందస్తుగానే అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. బుధవారం ఉదయం 7 గటంల నుండి పోలీసులు తిరుమలగిరిలో కవాతులు చేసుకుంటూ భారీగా మోహరించారు. జనాలలో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనలో ఉండిపోయారు. అఖిలపక్ష నాయకులు 12 గంటలకు మొదలుకొని పోలీసుల కళ్లు కప్పి గుంపులు గుంపులుగా వచ్చి తెలంగాణ చౌరస్తా వద్దకు వచ్చి నిరసన వ్యక్తం చేయడంతో అక్కడ భారీగా మోహరించి ఉన్న పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మొదట బిజెపి నాయకులు కాప రవి తన అనుచరులతో చౌరస్తాకు రాగానే పోలీసులు అరెస్టు చేశారు. తర్వాత కాంగ్రెస్ పార్టీకి చెందిన నాగరిగారి ప్రీతం తన అనుచరులతో వచ్చి గాదరి కిషోర్‌కుమార్ క్షమాపణ చెప్పాలని నినాదాలు చేయడంతో పెద్ద ఎత్తున అతన్ని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇలా ఒక్కొక్కరు గుంపులు గుంపులుగా అప్పుడప్పుడు పోలీసుల కళ్లు కప్పి సందుల నుండి బొందుల నుండి తెలంగాణ చౌరస్తా నాయకులు వారి అనుచరులతో చేరుకున్నారు. మహిళా కాంగ్రెస్ నాయకురాలు అనురాధ తన అనుచరులతో రోడ్డు మీదకు వచ్చి బైఠాయించారు. ఆమె వచ్చిన సమయానికి మహిళ కానిస్టేబుళ్లు అందుబాటులో లేకపోవడంతో ఆమె నిరసన వ్యక్తం చేస్తూ ఆరాచక పాలన నశించాలని నినాదాలు చేశారు. ఈలోగా మహిళ పోలీసులు వచ్చి ఆమెను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న తన అనుచరులతో తెలంగాణ చౌరస్తాకు చేరుకోని నిరసన వ్యక్తం చేస్తూ జ్యోతిరావు పూలేకు నివాళ్లు అర్పించి నినాదాలు చేశారు. ఆ తర్వాత గుడిపాటి నర్సయ్య తన అనుచరులతో ఒకసారిగా తెలంగాణ చౌరస్తాకు చేరుకోవడంతో బలవంతంగా పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డాక్టర్ వడ్డేపల్లి రవి అన అనుచరులతో రోడ్డు పైకి రావడంతో బలవంతంగా రోడ్డుపై ఈడ్చుకుంటూ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇదే క్రమంలో వినూత్నంగా నాయకులు రోడ్డు మీదకు రావడంతో పోలీసులకు కత్తి మీద సాములాగా మారింది. ఇదే క్రమంలో అద్దంకి దయాకర్ ఆర్టీసి బస్సులో వస్తున్నాడని సమాచారం తెలుసుకున్న పోలీసులు తిరుమలగికి ఊరు బయట ఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ ముందు బస్సును పోలీసుల ఆధీనంలోకి తీసుకోని తెలంగాణ చౌరస్తాకు తీసుకోచ్చినట్లే తీసుకవచ్చి ఊరు బయట శుభమస్తు ఫంక్షన్‌హాల్ ముందు ఆపి పోలీసుల వ్యాన్‌లో దయాకర్‌ను ఎక్కించుకోని అర్వపల్లికి తరలించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తెలంగాణ చౌరస్తాకు చేరుకోని నిరసన వ్యక్తం చేశారు. వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న నాయకత్వంలో చౌరస్తాకు చేరుకోని ఒకసారిగా నినాదాలు చేయడంతో పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ





నాయకులు పోలీసుల కళ్లు కప్పి గాదరి కిషోర్‌కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఉత్కంఠతో ప్రజలు ఎదురు చూశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఉద్యమం జరిగిన విధంగా అఖిలపక్ష నాయకుల నిరసన కార్యక్రమం జరిగింది.

# దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి

**తుంగపాడ్(మిర్యాలగూడరూరల్), మే 24 ప్రభాతవార్త**



రాష్ట్రంలోని దేవాలయాలాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని తుంగపాడ్ గ్రామంలో రామాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలోన అయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ గత పాలకుల హయంలో అలయాల అభివృద్ధి కుంటుపడిందని, తెలంగాణ రాష్ట్రం సిద్దించిన తర్వాత బిఅర్ఎస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఏడాది బడ్జెట్లో నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ దేశంలోని అన్ని రాష్ట్రాలకు అదర్శంగా నిలుస్తుందన్నారు. యాదాద్రిని అద్భుతంగా తీర్చిదిద్దామని, కొండగట్టు అభివృద్ధికి రూ.1000కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. వేదపండితులు, అర్చకులు, దేవాలయ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సిఎం కెసిఅర్ నేతృత్వంలో రాష్ట్రం మరింత ప్రగతిని సాధిస్తుందని, ప్రతి ఒక్కరు అధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల బిఅర్ఎస్ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పిసికె ప్రసాద్, అదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య, యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ కంచగంట్ల లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో తమవంతు పాత్ర పోషిస్తాం

**త్రిపురారం,24,మే,ప్రభాతవార్త:**

గ్రామాల సత్వర సమాగ్రాభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక విజన్‌తో పనిచేస్తుందని ,అందులో భాగంగానే ప్రభుత్వం అమలు చేస్తున్నపలు అభివృద్ధి ,సంక్షేమ పథకాల అమలులో తమవంతు పాత్ర పోషిస్తాం అని జూనియర్ పంచాయితి కార్యదర్శుల సంఘం నాయకులు అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం తమ సర్వీస్ క్రమబద్ధీకరించడంతోపాటు ఇతర న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారం కొరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవవహరించిందని అన్నారు.అందుకు కృతజ్ఞతగా బుధవారం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అజ్మత్, ఉపేందర్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, జ్యోతి, మంగ, భిక్షం నాయక్, మాతంగి ప్రసాద్, శ్రీనివాస్, మదన్‌మోహన్, సతీష్‌రెడ్డి, శంకర్, నరేందర్, మమత, తదితరులు ఉన్నారు

# అన్యాక్రాంతమైన మున్సిపల్ భూమిపై సమగ్ర విచారణ జరిపాలి

**భూధాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

అన్యాక్రాంతానికి గురైన భూమిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ అన్నారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అన్యాక్రాంతమైన భూమిని సందర్శించి వారు మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి మిత్ర టౌన్షిప్‌లో గతంలో గ్రామపంచాయతీ ఉన్న సందర్భంలో టౌన్షిప్ ఏర్పాటు చేసిన సందర్భంగా గ్రామపంచాయతీకి 10 శాతం భూమిని గ్రామపంచాయతీకి కేటాయించారని, ఆ భూమిని మున్సిపల్ ఏర్పాటు అయిన తరువాత మున్సిపల్ పరిధిలోకి వచ్చిందని ఆ భూమిని పోచంపల్లిలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని టిఆర్ఎస్ నాయెకులు బిఆర్ఎస్ నాయకులు అమ్ముకొని కోట్ల రూపాయలు గడిస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపధ్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి భూమిని స్వాధీనం పరుచుకొని అక్రమ రిజిస్ట్రేషన్లు బేశరత్తుగా రద్దుచేసి ఈ చర్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఇంతవరకు అనేక అరోపణలు రోజు వస్తున్న ఇంత వరకు జిల్లా స్థాయి అధికారులు, కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ స్పందించలేదని, వెంటనే ప్రజలకు ఉపయోగపడే భూమిని అధికారులు స్వాధీన పరచుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే అధికారుల స్పందించి భూమిని స్వాధీన పరుచుకోకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండల నాయకులు రాంచంద్రారెడ్డి, మధు, బుగ్గ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమికి అక్రమ పట్టాచేసిన ఆలేరు తహసీల్దార్

**ఆలేరు, మే 24, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు హరిత హారం పేరుతో అడవులను సంరక్షిస్తూ పల్లెల్లో ప్రకృతి వనాలను పెంపొందించేందుకు కృషి చేస్తుంటే అదే రాష్ట్ర ప్రభుత్వంలోని కొంతమంది అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అదికారుల అండదండలతో ప్రభుత్వం కేటాయించబడిన భూమిలోని పల్లె ప్రకృతి వనాలను కాజేసిన ఘటన ఆలేరు మండల కేంద్రం మదనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.






మదనపల్లి గ్రామంలో పల్లె ప్రకృతి వనంకు కేటాయించబడిన ప్రభుత్వ భూమిని ( సర్వే నెంబర్ 950/2 (30 గుంటలు), 894/2(1.10) గుంటల భూమిని అక్రమ పట్టా చేసుకున్నారు. ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య వియ్యంకుడు. పల్లె ప్రకృతి వనంకు కేటాయించిబడిన ప్రభుత్వ భూమిలో వివిధ రకాలకు చెందిన 1400 మొక్కలు నాటారు. గత రెండు సంవత్సరాల నుండి గ్రామపంచాయితీ ఆదీనంలో పల్లె ప్రకృతి వనాన్ని సంరక్షిస్తున్నారు. రిటైర్డ్ ఎంఈఓ కబకంచి కిష్టయ్య తన తల్లి కడకంచి చిన్న సోమక్క పేరుపై తాసిల్దార్‌తో కుమ్మక్కై అక్రమ పట్టా చేశారని మదనపల్లి గ్రామ ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండరీ మాట్లాడుతూ పట్టా చేశారని తాసిల్దార్‌ను వివరణ కోరగా మందనపల్లి సర్పంచ్ కోటగిరి న్యాయం చేయాలంటూ సర్పంచ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు తాసిల్దార్ వినతిపత్రం అందజేశారు. ఇదే విషయంపై ఆలేరు తాసిల్దార్ రామకృష్ణను వివరణ కోరగా తనకుపై అధికారుల నుండి, సీఎం పేషి నుండి పోన్ చేస్తు పని చేసి పెట్టానని సమాదానం ఇచ్చారు. పైగా తనకు రెండు రోజుల గడువు ఇస్తే తిరిగి మళ్లీ భూమిని ప్రభుత్వ ఖాతాల్లో చేర్చుతానని చెప్పారు.

# కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తుల అందజేత

అడ్డగూడూరు, ప్రభాతవార్త :




గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి కేసిఆర్ సీఎం కప్ పోటీలను ప్రవేశపెట్టారని, సీఎం కప్ మండల క్రీడోత్సవాలు నిర్వహించడం జరిగిందని మండలంలో ఎంపికైన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో ఆటలు ఆడే క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్‌లో భాగంగా జిల్లా స్థాయిలో జరిగే క్రీడలలో భువనగిరి క్రీడా ప్రాంగణంలో అడ్డగూడూరు కబడ్డీ టీంకు కబడ్డీ క్రీడా దుస్తులను బహూకరించి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిప్పలపెల్లి మహేందర్‌నాథ్, అడ్డగూడూరు వైస్ ఎంపీపీ దైద పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ .. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఆడాలని వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు మోత్కూరు యాదయ్య, బోనాల మహేష్, బీఆర్ఎస్ నాయకులు సూరారం రాజు, చిప్పలపెల్లి నరేందర్, సూరారం నవీన్‌కుమార్, క్రీడాకారులు లోడంగి శ్రీకాంత్, మొల్గుపూరి ప్రశాంత్, ఎం.రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గోపాల మిత్రులకు ఆఫీస్ సబ్ ఆర్డినేట్స్‌గా అవకాశం కల్పించాలి

భువనగిరి ప్రభాతవార్త:



పశుసంవర్ధక శాఖలో గోపాల మిత్రులుగా విధులు నిర్వహిస్తూ మూగజీవాలకు సేవ చేస్తున్న సిబ్బందికి ఆఫీస్ సబ్బార్డినేట్స్‌గా అవకాశం కల్పించాలని గోపాల మిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన గోపాల మిత్రుల సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గోపాల మిత్రులు 1530 మంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత 22 సంవత్సరాలుగా రాత్రి పగలు అనే తేడా లేకుండా సేవలందిస్తూ ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని లబ్ధిదారులకు అందజేయడంలో కీలకపాత్ర వేస్తున్నారని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి వేతనాన్ని రూ.8500 నుండి రూ.11,050 పెంచారని హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ గోపాల మిత్రులకు పశుసంవర్ధక శాఖలో వెటర్నరీ అసిస్టెంట్ పరీక్షలు 30% మార్కులు వెయిటింగ్ వెయిటేజ్ కల్పించాలని చెరుకు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



కేంద్రంలో శ్రీ సీతారామాంజనేయ స్వామివారి ఆలయంలోని హనుమాన్ విగ్రహం, ధ్వజస్తంభ, నవగ్రహ ప్రతిష్టాపన వార్షిక మహోత్సవంలో భాగంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుణ్యాహవచనం ఆదిత్యాది నవగ్రహ ప్రాణ కలశ సకల దేవత హోమము, విగ్రహమూర్తులకు, అభిషేకాలను గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడాల చంద్రం, కళాశాకం జగదీష్, ఇమ్మడి సంతోష్, ఆకుల వెంకటేష్, ఆకుల సిద్ధులు, ఆదిమూలం సురేష్, పురోహితులు తిప్పారం, బ్రహ్మం, నవీన్, మడిగే వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### -యాదగిరిగుట్ట డీఏడీఏ పద్మావతి

గుండాల, ప్రభాతవార్త :



ప్రభుత్వం మంచి లైసెన్సులు పొందిన కంపెనీలు తయారు చేసిన విత్తనాలను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని యాదగిరిగుట్ట ఏడీఏ డీ.పద్మావతి అన్నారు. బుధవారం ఆమె గుండాల మండల కేంద్రంలోని ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్, విత్తనాల అమ్మకం షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రస్తుతం షాపులో నిల్వ ఉన్న విత్తనాలను అందుకు సంబంధించిన బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. రైతులకు నకిలీ విత్తనాలు అంటగడితే అందుకు బాధ్యులైన వారు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షించబోమని ఆమె హెచ్చరించారు. ఈ తనిఖీ బృందంలో ఆలేరు ఏడీఏఓ వెంకటేశ్వరరావు, స్థానిక ఏవో లావణ్య, స్థానిక ఎస్సై డీ.యాకన్న, ఏఈవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆపన్న హస్తము అందించిన డ్రైవర్ యూనియన్

గుండాల ప్రభాతవార్త:



ఇటీవల అనారోగ్యంతో గుండాల మండలం మరిపడగ గ్రామంలో చనిపోయిన సజ్జన సోమయ్య కుటుంబానికి ఆ గ్రామ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ఆపన్న హస్తం అందించి అక్కు చేర్చుకున్నారు. తోటి డ్రైవర్‌గా అందరితో కలగోలుపుగా ఉంటూ అకాల మరణం పొందిన సోమయ్య కుటుంబానికి తమ వంతు సహాయం అందించడానికి ముందుకు రావడం అభినందనీయమని ట్రాక్టయర్ యూనియన్ సభ్యులను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ ప్రతినిధులు అనంతుల చంద్రశేఖర్, కొండబోయిన సోమన్న, చొప్పరి సోమన్న, తేర్యాల మహేందర్, అనంతుల సోమయ్య, యాదండ్ల సత్తయ్య, కొండబోయిన చంద్రయ్య, బోయిన రాజేందర్, బూడిద ఉప్పలయ్య, ఇందిరాల యాకన్నా, జెటంగి ఎల్లేష్, పూల రాంరెడ్డి, బోయిని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

గుండాల ప్రభాతవార్త:



మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన కందుకూరి వెంకటయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా మృతుని కుటుంబానికి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. అలాగే శ్యామ్ శెట్టి శ్రీనివాస్, కొత్త రమేష్‌లు 50కేజీల బియ్యం మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బజ్జూరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కాసం నగేష్, ఇమ్మడి దశరథ, గట్టు సత్యనారాయణ, బజ్జూరి కిరణ్‌శ్యామ్‌శెట్టి, సతీష్, కోటేశ్వర్, సోమన్న, రవీందర్, సంతోష్ లక్ష్మీనారాయణ, కృష్ణ సురేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మిర్యాలగూడ క్రైం, మే 24 ప్రభాతవార్త

పట్టణంలోని రవీందర్‌నగర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఓ ఇంట్లో బుధవారం ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు విచారించిన టూటౌన్ పోలీసులు మృతుడు గుర్రంపోడు మండలం బుడ్డారెడ్డిగూడెనికి చెందిన కన్నబోయిన సైదులుగా గుర్తించారు. కుటుంబ కలహాలు కారణంగా సైదులు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తూ కేసు నమోదు చేస్తున్నారు.

# ముసాఅలీఖాన్‌కు ఎన్‌టిఆర్ పురస్కారం

మిర్యాలగూడ అర్బన్, మే 24 ప్రభాతవార్త



పట్టణానికి చెందిన కళాకారుడు ముసాఅలీఖాన్ ఎన్‌టిఆర్ కీర్తి పురస్కారం అందుకున్నట్లు బుధవారం తెలిపారు. ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా ఈ నెల 23న శిఖరం ఆర్ట్ థియేటర్స్ వారు కీర్తి పురస్కారాలను అందజేసినట్లు తెలిపారు. త్యాగరాయ గాన సభవేదిక వద్ద పలువురు సినీ ప్రముఖులతో పాటు ముసాఅలీఖాన్‌ని ప్రత్యేక అతిథిగా ఆహ్వానించి పురస్కారం అందించినట్లు పేర్కొన్నారు. సినిమా రంగంతో పాటు రాజకీయ రంగంలో విశేష గుర్తింపు తెచ్చిన ఎన్‌టిఆర్ అవార్డు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. మాజీ స్పీకర్ మధుసూధనాచారి, సినీరంగ ప్రముఖులు శ్రావణి,అనుషా, మాగంటి ప్రసాద్‌బాబు, పద్మారెడ్డి తదితరుల సమక్షంలో అవార్డు బహుకరించి కృష్ణ గోళ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## 26న హజ్‌యాత్రికులకు రక్త పరీక్షలు

మిర్యాలగూడ రూరల్, మే 24 ప్రభాతవార్త

పవిత్రమైన హజ్‌యాత్రకు వెళ్లనున్న యాత్రికులకు ఈనెల 26న మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ ఆసుపత్రిలో రక్తపరీక్షలు నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ డివిజన్ హజ్ సొసైటి ప్రధానకార్యదర్శి మహమ్మద్ అర్షద్‌ఖాన్ తెలిపారు. మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన హజ్‌యాత్రికులు తప్పని సరిగా తమ ఆధార్‌కార్డుతో హాజరై ఈసీజ్‌తో పాటు రక్త పరీక్షలు చేయించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి: బంటు

మిర్యాలగూడ రూరల్, మే 24 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండల పరిధిలోని ముల్కలకాలువ మేజర్ కాల్వ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎన్ఎస్‌పి కెనాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నప్పటికీ పనులు మాత్రం నత్తనడక సాగుతున్నాయన్నారు. ఖరీఫ్ పంటల సీజన్ ప్రారంభం కానున్నందున గుత్తేదారు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పనుల్లో నాణ్యత పాటించేలా ఎన్ఎస్‌పి అధికారులు పరిశీలన చేసి త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జానపాటి శ్రీను, సతీష్, చిన్నరాజు, లింగయ్య, వెంకన్న, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ బేషరతుగా క్షమాపణ చెప్పాలిడిమాండ్

*తిరుమలగిరి 24 (ప్రభాతవార్త)*

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ దళితుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనకకు తీసుకోని బేషరతుగా క్షమాపణ చెప్పాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం అఖిలపక్ష నాయకులు నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వడంతో భారీ ఎత్తున పోలీసులు మోహరించి నలుగురు సిఐలు, పది మంది ఎస్ఐలు, 119 మంది కానిస్టేబుళ్లు మొత్తం పోలీసులు 133 మంది తిరుమలగిరిని పోలీసు కంట్రోల్లోకి తీసుకున్నారు,





నిరసన కార్యక్రమానికి వస్తున్న ఒక్కోక్క నాయకున్ని అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ఆరాచక పాలన కొనసాగుతుందని రానున్న ఎన్నికల్లో ఇక్కడ ప్రజలు సరైన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు. దళిత ఎమ్మెల్యే అయి ఉండి దళితులను ఇష్టమొచ్చినట్లు మాట్లాడడంతగదన్నారు. దళితుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనకకు తీసుకోని తెలంగాణ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష నాయకులందరూ పోలీస్‌స్టేషన్ నుండి ఒకసారిగా బయటకు వచ్చి మూకుమ్మడిగా ర్యాలీగా బయల్దేరి తెలంగాణ చౌరస్తా వరకు వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. దళిత ద్రోహి కిషోర్ అంటూ నినాదాలు చేశారు. కిషోర్ చిత్రపటానికి చెప్పులు వేసిన ఫోటోలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, గుడిపాటి నర్సయ్య, నాగరిగారి ప్రీతం, వడ్డేపల్లి రవి, జ్ఞానసుందర్, ఎంఎస్‌పి ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న, వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న, వై.నరేష్, డిఎస్‌పి జిల్లా అధ్యక్షులు కిరణ్, బిఎస్‌పి మండల అధ్యక్షులు కృష్ణ, సైదులు, కందుకూరి శ్రీను, కడెం లింగయ్య, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి బంధు ఏర్పాటు చేయాలి

*శాలిగౌరారం 24 (ప్రభాతవార్త)*



రాష్ట్ర ప్రభుత్వం బిసి బంధును వెంటనే ఏర్పాటు చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామిగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నేటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలైన కూడా బిసిల బ్రతుకులు మారలేదన్నారు. బిసిలు పేదరికంలో మగ్గిపోతున్నారని అన్నారు. ప్రభుత్వం బిసి బంధు ఏర్పాటు చేసి బిసి బంధు ద్వారా ప్రతి బిసి కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఆర్థికసాయాన్ని అందించాలని అన్నారు. ఆర్థికసాయం పొందడం ద్వారా ప్రతి ఒక్క బిసి పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతారని అప్పుడు తెలంగాణ రాష్ట్రం ఆర్థిక ప్రగతిని సాధిస్తుందని పేర్కొన్నారు. బిసిలకు బిసి బంధు పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తే కెసిఆర్‌కు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల కృష్ణమూర్తిగౌడ్, కుంభం నరసింహ, సన్ని, వైద్యుల ఉపేందర్, లోడంగి సైదులు, శంకర్, నరేష్, బొల్లేపల్లి నరేష్, శ్రీకాంత్, శ్రీను, జాని, రమేష్, అఖిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి అభివృద్ధిని జీర్ణించుకోలేకే ప్రతిపక్షాల నిరాధర ఆరోపణలు

*తుంగతుర్తి 24 (ప్రభాతవార్త)*

తుంగతుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో వెనకబడి పోయిందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యేను ప్రతిపక్షాలు పనిగట్టుకోని అసత్య ప్రచారాలు చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కాళేశ్వరం జలాలతో తుంగతుర్తి నియోజకవర్గం సస్యశ్యామలమైందని దీని వెనక ఎమ్మెల్యే కృషి ఉందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో చేస్తున్న అభివృద్ధి ప్రతిపక్ష పార్టీ నాయకులకు కనబడడం లేదా అని అన్నారు. ఉస్మానియా విద్యార్థిగా నాయకునిగా తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగిన విద్యార్థి ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి తుంగతుర్తి నియోజకవర్గంలో రెండుసార్లు శాసన సభ్యులుగా నిలిచి గెలిచి మూడోసారి హ్యాట్రిక్ దిశగా అడుగులు వేస్తున్నటువంటి తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌పై నిరాధరమైనటువంటి ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.



రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం పైలెట్ ప్రాజెక్టులో నిష్పక్షపాతంగా లబ్దిదారుల ఎంపిక జరిగిందని కొంతమంది రాజకీయ లబ్ది కోసం పనిలేని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇసుక మాఫియాతో పాటు దళిత బంధు అక్రమాలపై చేతనైతే ఆరోపణలు చేయడం కాదు ఆధారాలతో సహా ముందుకు రావాలని కోరారు. నియోజకవర్గం అభివృద్ధికి పాటు పడుతున్న తమ నాయకుడిపై పనిలేని ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు

*శాలిగౌరారం 24 (ప్రభాతవార్త)*



సిఎం కెసిఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ కప్పల శ్రీధర్‌తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నూతనంగా బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, నూక కిరణ్‌యాదవ్, వేముల లింగయ్య, దాసరి వెంకన్న, మహేశ్వరం వెంకన్న, ఈర్ల కిరణ్, కప్పల సైదులు, శ్రీను, గణేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు హేయమైన చర్య

*తుంగతుర్తి 24 (ప్రభాతవార్త)*

ప్రతిపక్షాల గొంతు నొక్కడం కోసం స్థానిక ఎమ్మెల్యే పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష నాయకులను అక్రమ అరెస్టులు చేయించడం హేయమైన చర్య అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మీయ సదస్సులో స్థానిక ఎమ్మెల్యే దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు అడ్వకేట్ యుగంధర్‌పై దాడిని నిరసిస్తూ తిరుమలగిరి మండల కేంద్రంలో ప్రతిపక్షాలు నిరసనకు పిలుపునిస్తే వారిని ఎక్కడికక్కడ పోలీసు వ్యవస్థతో అరెస్టు చేయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్దతిలో తమ నిరసనలు తెలపడం కోసం ప్రతిపక్షాలు ప్రయత్నిస్తే అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. ప్రతిపక్షాలు చేస్తున్న నిరసనను అడ్డుకోవడానికి 200 పైగా పోలీసులను మోహరించి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం అన్యాయమన్నారు. దాడులతో తనకు సంబంధాలు లేవంటూనే దాడులకు పాల్పడ్డ వారిని తన వెంట వేసుకోని తిరగడం ఏంటని ప్రశ్నించారు. జరిగిన సంఘటనలు మొత్తం ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత నెలలో మండల కేంద్రంలో రైతు హత్యకు గురైతే ఇంతవరకు ఫోరెన్సిక్ నివేదిక రాలేదని హత్య చేసిన వారిని ఇంతవరకు పోలీసులు అరెస్టు చేయకపోవడం ఏంటని అన్నారు. దీనికి పోలీసు వారు సమాధానం చెప్పాలని కోరారు. తిరుమలగిరి సంఘటనలు చూస్తే పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకోని ప్రతిపక్షాలను గొంతు నొక్కడానికి అధికార పార్టీ పాల్పడుతుందని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలపడానికి పిలుపునిస్తే ప్రతిపక్ష నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ఏంటని అన్నారు.



# కుటుంబం నుండి సమానత్వం పెంపొందాలి

*నూతనకల్ 24 (ప్రభాతవార్త)*



బాలికల మహిళల అభివృద్ధికి ఆటంకంగా ఉన్న లింగ వివక్షత నిర్మూలించడానికి కుటుంబం నుండే సమానత్వం పెంపొందించాలని ఎంవి ఫౌండేషన్ మండల బాధ్యులు చిప్పలపల్లి రవి అన్నారు. బుధవారం నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఐసిడిఎస్, ఎంవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కిషోర బాలికల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంట్లో నిత్యవసరాల పనులను ఆడ మగ తేడా లేకుండా సమానంగా పంచుకోవడం చేయాలని బాలికలు వివక్షతను ధైర్యంగా ఎదుర్కోవడం ప్రశ్నించడం ద్వారా మార్పు వస్తుందని సమాజంలో పాతుకుపోయిన ఆర్థిక సామాజిక సాంఘీక పరమైన కట్టుబాట్లను కూకటివేళ్లతో పెకిలించాలని సూచించారు. అంగనవాడీ టీచర్లు బండ్లపల్లి అన్నపూర్ణ, బత్తుల రేణుక మాట్లాడుతూ బాలికలు ఉన్నత విద్యా అవకాశాలు పొందటం ద్వారా కలలను సాకారం చేసుకోవాలని చదువులకు ఆటంకంగా ఉన్న బాల్య వివాహాలను ఎదిరించాలని కోరారు. కిషోర బాలికల ప్రతినిధులు ప్రణతి, సారిక, మీనాక్షి, దీపిక, శృతి, గోపిక, లిఖిత, రాధిక, నవ్య, ఉష, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి

*మిర్యాలగూడ క్రైం, మే 24 (ప్రభాతవార్త)*

లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణ టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. టూటౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు జిల్లా పిరంగిపురానికి చెందిన మాదాసు జయరాజ్(40) పూల దుకాణంలో గుమస్తాగా పనిచేస్తూ కుటుంబంతో కలిసి ముత్తిరెడ్డికుంటలో నివాసముంటున్నాడు. బుధవారం బంధువుల ఫంక్షన్‌కు వెళ్లి నందిపాడ్ పరిధిలోని నార్కట్‌పల్లి-అద్దంకి రహదారి వెంట వస్తుండగా లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో జయరాజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి, అడ్డుకున్న పోలీసులు

**-రోడ్డు మీద ధర్నా రాస్తారోకో నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం**

భువనగిరి ప్రభాతవార్త:

కల్లాలలో రాశులుగా పడి ఉన్న వరి ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వందలాదిమంది రైతులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించడానికి ప్రయత్నించారు. పోలీసులు జోక్యం చేసుకుని అడ్డుకోవడంతో వరంగల్, హైదరాబాద్ హైవే పై రాస్తారోకో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు కుంభ అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం మార్కెట్ యార్డులకు ఐకేపీ సెంటర్లకు తరలించి రోజులు గడుస్తున్నా కొనుగోలు చేసేవారు లేక అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్లు అధికారులు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. తేమ తరుగు పేరుతో తూకంలో తేడాలు తీసుకువచ్చి నిలువునా దోపిడీ చేస్తున్నారని, ఈ దోపిడీ జిల్లాలో ప్రతి దగ్గర



జరుగుతుందని పేర్కొన్నారు. వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోక నిర్లక్ష్యం వహించడం శోచనీయమన్నారు. చిత్తశుద్ధి ఉంటే అధికారులతో ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు కష్టం వృధా కానివ్వబోమని గ్రామాల్లోనే కల్లాల వద్ద కొనుగోలు చేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఆచరణలో నత్తనడకన సాగుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ రైతుల దగ్గర నుండి ఇప్పటివరకు ఒక్క 30% వడ్లను కొనుగోలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనాపూర్ ఉపసర్పంచ్ చాడ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌బాబు, సర్పంచ్ బానోత్ బిచ్చు నాయక్, మండల ఉప అధ్యక్షులు రాజారామ్ నాయక్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పవన్ రాజ్, బీసీ సెల్



మండల అధ్యక్షులు రామగోని వెంకటేష్ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అసద్ బీగ్, గ్రైన్ అధ్యక్షులు సోమల్ల వెంకటేష్, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బానోత్ వినోద్‌నాయక్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు రాజునాయక్, గ్రామశాఖ అధ్యక్షులు దుర్వాసులు వల్లపు రమేష్, జగదీష్, నాయకులు రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టిమర్రి వద్ద కొనసాగుతున్న జేఏసీ దీక్ష

రాజాపేట ప్రభాతవార్త:

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ బుధవారం 288వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు చల్లూరి చిన్న పోచయ్య, బింగి సత్యనారాయణ, తుంగబలరాజు, రచ్చ నర్సింహులు, గోలికిరన్, కలకుంట్ల మైసయ్య, కలకుట్ల కొమురయ్య, కటకం నగేష్, కటకం శివ, చల్లూరి కోటయ్య, చల్లూరు బలస్వామి, బల్ల నరహరి, కటకం ప్రశాంత్, కటకం గణేష్, గొర్రెంకల శంకరయ్య, గణపురం నర్సింహులు, కుందనపల్లి రాజు, లెల్లెపాటి పాపిరెడ్డి, ఎండి.హుసేన్,




లెల్లపాటి నర్సిరెడ్డి, తాటి ప్రభాకర్, పాముసత్తయ్య, ఆడెపు శ్రీశైలం, కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల(జెఏసీ) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# కుర్రారంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

రాజాపేట ప్రభాతవార్త:

మండలంలోని కుర్రారం గ్రామంలో బుధవారం బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి ప్రత్యేక కార్యక్రమాలు చేశారు. జయజయ ధ్వానాల మధ్య నాభి శిలను ఊరేగించి ప్రతిష్ట చేశారు. మంత్రోచ్చారణలు, నామస్మరణలు, భజనలు, పాటలు, మంత్రాల మధ్య కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మమత బాలస్వామి, ఉపసర్పంచ్ బూత్కూరు నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు, చైర్మన్లు, అన్ని కులాల పెద్దలు, దాతలు, గ్రామ ప్రజల బంధువులు, ఆప్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోనాల సమర్పణ జరిగింది. నాభిశిల ప్రతిష్ట కార్యక్రమం పురస్కరించుకొని గ్రామంలో పూర్తిగా పండుగ వాతావరణం నెలకొంది. ప్రత్యేక పందిల్లు,



పచ్చని తోరణాలు, పూలమాలలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## జై శ్రీరామ్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట గ్రామంలో పిసికే బలనర్సమ్మ మృతి చెందగా కుటుంబానికి బుధవారం జైశ్రీరామ్ ఫౌండేషన్ తరపున రూ.5వేలు ఆర్థిక సహాయం చేసి, కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్, చెలమానపల్లి లక్ష్మణ్, సంగెం మధు, దాచేపల్లి శ్రీనివాస్, సంగెం వేణుగోపాల్, చింతం వేణు, చిగుళ్ల బీరయ్య,



పొన్న సంపత్, పిసికే గణేష్, కోయ మధు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న జిల్లా బాలల పరిరక్షణ అధికారి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి పాత గుట్ట దేవస్థానం వద్ద ఒక ఫంక్షన్ హాల్ నందు బాల్య వివాహం జరుగబోతుందని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వారికి సమాచారం రావడంతో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖి సెంటర్, పోలీసు అధికారుల పాల్గొని బాల్య వివాహాన్ని అడ్డుకోవడం జరిగింది. కొయ్యలగూడెం గ్రామం చౌటుప్పల్ మండలనికి చెందిన 16 సంవత్సరాల అమ్మాయిని నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలానికి చెందిన అబ్బాయితో వివాహం చేస్తుండగా అధికారులు అడ్డుకొని ఇరు కుటుంబాలకు బాల్య వివాహాల వలన కలిగే ఆరోగ్య సమస్యలనూ, అనర్థాలను గురించి వివరించి బాలల సంక్షేమ సమితి యాదాద్రి భువనగిరి ముందు హాజరు పరచడంజరిగింది. సీడబ్ల్యూసీ ఆదేశానుసారం బాలికను స్థానిక సఖి సెంటర్ తాత్కాలిక రక్షణ సంరక్షణ నిమిత్తం వసతి కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సైదులు, సఖి సెంటర్ సిబ్బంది మంజుల, హరిబాబు, పోలీస్‌వారు పాల్గొన్నారు.

## హమాలీ సంఘం తరపున 50 కిలోల బియ్యం అందజేత

తుర్కపల్లి ప్రభాతవార్త:



గంధమల్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి కర్నపట్ల మల్లేష్ తల్లి మరణించడంతో మల్లికార్జున అమాలి సంఘం సభ్యులు బుధవారం పరామర్శించి, 50 కేజీల బియ్యాన్ని బాధ్యత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధి శ్రీశైలం, బుద్ధి చంద్రయ్య, కుకుట్ల మల్లేశం, సాగర్ల బిక్షపతి, సావ కనకయ్య, బ్యాగరి అశోక్, సాగరాములు, ఆవుల మల్లయ్య, బూరుగు నరసింహులు, కుమ్మరి బాలనారి, కుమ్మరి చంద్రయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన హరిశంకర్ గౌడ్

తుర్కపల్లి ప్రభాతవార్త:



వెల్పుపల్లి గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన కురేళ్ళ రమేష్ కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్ గౌడ్ బుధవారం పరామర్శించి, రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోక్కొండ లక్ష్మీనారాయణ, గ్రామ బూత్ అధ్యక్షులు ధ్యానబోయిన అచ్చయ్య, జిల్లా కార్యదర్శి గుగులోత్ దూప్ సింగ్ నాయక్, గ్రామ నాయకులు బర్మా జంగన్న, దోమిటిక శ్రీశైలం, జెరిపోతుల అమరేందర్, కూరేళ్ళ రామదాసు, గుండెబోయిన మల్లేష్ గౌడ్, కూరేళ్ళ రాజాలు గౌడ్, గోరేంకల జాను, మార్క మల్లేష్, శ్రీనివాసులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షులు భగత్

రాజాపేట ప్రభాతవార్త:

రాజపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుధాకర్‌రెడ్డిని బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షులు ఠాగూర్ భగత్‌సింగ్ నియోజకవర్గ బిఆర్ఎస్‌వీ నాయకులు మోత్కుపల్లి నవీన కుమార్, యువజన నాయకులు గంధమల్ల సురేష్, బిఆర్ఎస్ మండల



శాఖ ప్రధాన కార్యదర్శి మూలుగు సోమలింగం గుప్త, రెడ్డబోయిన రాజు, యువ నాయకులు తదితరులు పాల్గొని ఎస్ఐని సన్మానం చేశారు.

# పారిశుద్ధ్య పనుల పరిశీలన

తిరుమలగిరి 24 ప్రభాతవార్త



పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా మున్సిపాల్టీ పరిధిలోని 12,13వ వార్డులలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కౌన్సిలర్లు సంకేపల్లి జ్యోతి, వత్తేపురం సరిత, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులలోని మురికి కాలువలు శుభ్రం చేయించి కంపచెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ వెంకన్న, సానిటరీ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రథమ బహుమతి సాధించిన టంగుటూరు గ్రామవాసి

ఆలేరు, మే 24, ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రంలో టంగుటూరు గ్రామానికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సీఎం కప్ 2023 బ్యాట్మెంటన్‌లో జాలపు సాయి ప్రియా సన్ ఆఫ్ మదుసుదన్‌రెడ్డి ప్రథమ బహుమతి సాధించిందని టంగుటూరు గ్రామ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ సోమవారం రోజున ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే విజయం సాధించానని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ నీల రామన్న, గ్రామస్థులు సాయిప్రియను తల్లిదండ్రులను అభినందనలు తెలిపారు.

## కారింగుల వారి నిశ్చితార్థ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మోతె, మే 24, ప్రభాతవార్త:



మోతె మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్ కుమార్తె నిశ్చితార్థ మహోత్సవంలో కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొని కాబోయే జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ గోపగాని వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, యువత అధ్యక్షులు పాషా, బీఆర్ఎస్ నాయకులు మిక్కిలినేని సతీష్, నవెల రామకోటి, పిట్టల నగేష్, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లింగానాయక్ లేని లోటు కుటుంబానికి తీరనిలోటు

పెన్‌పహాడ్, మే 24, ప్రభాతవార్త:



లింగానాయక్ లేనిలోటు కుటుంబానికి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు అన్నారు. బుధవారం మాచారం గ్రామ పంచాయితీ పరిధిలోని గుడిబండ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగానాయక్(49) అనారోగ్యంతో మృతి చెందగా పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆర్థిక సహాయం అందజేశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య నాగు నాయక్, వెంకటేష్, కుర్వనాయక్, రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష నాయకుల ముందస్తు అరెస్టు

అర్వపల్లి 24 ప్రభాతవార్త



అఖిలపక్ష ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొనకుండా బిజెపి, కాంగ్రెస్, సిపిఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. అరెస్టు అయిన వారిలో బిజెపి జిల్లా నాయకులు బైరబోయిన నాగయ్య, మండల ప్రధాన కార్యదర్శి పాక వీరేష్, తుంగతుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు వేల్పుల రమేష్, నసీర్‌గౌడ్, రాజు, నరేష్, రాంబాబు, శ్రీకాంత్, మనోహర్, సతీష్, కిరణ్, విజయ్ తదితరులు ఉన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

అర్వపల్లి 24 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి కెసిఆర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేస్తానని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అర్వపల్లిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం ఉపాధ్యక్షులు నవీన్‌రెడ్డి, మండల అధ్యక్షులు నెహ్రూనాయక్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, కోశాధికారి మూర్తి, మండల కార్యదర్శులు కావ్య, జ్యోతి, ఫర్హానా తదితరులు ఉన్నారు.

# దత్తాయపల్లిలో ఘనంగా బోనాల పండుగ

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో బుధవారం నాభిశిల పునఃప్రతిష్ట, దుర్గమ్మ పండుగ సందర్భంగా గ్రామ ఆస్థాన పురోహితుడు, సర్పంచ్ వెన్నుకూచి రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో బైండ్ల రానా ప్రతాప్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఐదవ రోజు సాయంత్రం గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. అనంతరం దుర్గమ్మ బోనాలు నిర్వహించారు. బుధవారంతో గ్రామంలోని కార్యక్రమాలు ముగిసినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఉపసర్పంచ్ సిద్ధారెడ్డి, వార్డు సభ్యులు ప్రేమలత చంద్రారెడ్డి, పోషమ్మ, మల్లేష్, కేతమ్మ, నర్సమ్మ బొందయ్య, కృష్ణ, చంద్రయ్య, మాజీ సర్పంచ్ రమేష్, గొప్ప లింగారెడ్డి, బీరకాయల అనిల్‌కుమార్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, కాకారపు బాల్‌రెడ్డి, చిలక శ్యాంసుందర్, కాకారపు జయసింహారెడ్డి, సిరిపురం రామలింగం, కుందారం జగన్, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, రాజయ్య, రామ్‌రెడ్డి, బాలయ్య, చంద్రయ్య, విష్ణు, శ్రీనివాస్, కృష్ణ, గణేష్, వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

వలిగొండ ప్రభాతవార్త:



గ్రామాలను అన్ని రంగాలలో సర్వతో ముఖాభివృద్ధి పర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆరూర్‌లో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించి అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు, మత్స్యగిరి గుట్టవద్ద పైకి 3వ ఘాట్‌రోడ్డు, సిసి రోడ్లు, ఆరూర్ గ్రామం నుండి చెన్నకేశవ స్వామి గుట్ట దగ్గర నుండి పెట్రోల్ పంప్ వరకు బిటి రోడ్డ, కల్వర్టు నిర్మాణాలకు సుమారుగా రూ.1కోటి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్టెడి జనార్దన్‌రెడ్డి, చిట్టెడి వెంకట్ రామ్‌రెడ్డి, సురకంటి వెంకట్‌రెడ్డి, పలుసం రమేష్, మొగుళ్ళ శ్రీనివాస్, మర్రి వెంకటేష్, కోడితాల నాగరాజు, ఏనుగు అంజిరెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల బైండోవర్

నాగారం 24 ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర్గం శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అనుచరులు అఖిలపక్ష నాయకుడు, అడ్వకేట్ యుగేందర్‌పై దాడికి నిరసనగా నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరిలో అఖిలపక్షాలు తలపెట్టిన మహా ధర్నాకు వెళ్లేందుకు సిద్ధపడ్డ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్యను నాగారంలోని తన గెస్ట్ హౌస్‌లో బుధవారం పోలీసులు అరెస్టు చేసి బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. ప్రశ్నించే గొంతుకలపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం రాజకీయ పరిస్థితులు ఎటువైపు వెళ్తున్నాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇటువంటి రౌడీ రాజకీయాలకు పాల్పడితే వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. బైండోవరైన వారిలో బిజెపి జిల్లా సెక్రటరీ మేడబోయిన యాదగిరి, నియోజకవర్గ కన్వీనర్ కాప రవి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొల్కపూరి చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శి దేశగాని నర్సయ్య, మోత్కూరు టౌన్ అధ్యక్షులు బయ్యని రాజు, జక్కుల విష్ణు, నరేష్, అశ్విన్ తదితరులు ఉన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమయిన న్యాక్ సభ్యుల సందర్శన

**సజావుగా మొదటి రోజు మూల్యాంకనం**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

నార్కట్‌పల్లి, మే 24 ప్రభాతవార్త

విశ్వవిద్యాలయ కార్యకలాపాల తీరును బట్టి పరిశీలించి అంచనా వేసి అభివృద్ధి ఆధారంగా గ్రేడింగ్‌ను ప్రకటించేందుకు రెండవ విడత అంచనాకార్యక్రమాన్ని చేపట్టడానికి న్యాక్ బృందం బుధవారం మహాత్మాగాంధి విశ్వవిద్యాలయంను సందర్శించడానికి చేరుకున్నారు .విశ్వవిద్యాలయానికి వారికి ఎన్‌సిసి క్యాడెట్లు గన్ సెల్యూట్‌తో స్వాగతం పలికారు. తెలంగాణ సాంప్రదాయక కోలాటాలతో వారికి ఆహ్వానం పలికారు. విశ్వవిద్యాలయం ఆవరణలోని మహాత్మాగాంధి విగ్రహానికి నివాళులర్పించారు. మూడు రోజుల పాటు కొనసాగే మూల్యాంకన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజున ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి గత ఐదు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి మరియు విద్యా కార్యకలాపాలను డా॥కృష్ణన్ భాస్కర్ అధ్యక్షులుగా ఉన్న డా॥అమితా రాణి, డా॥కె.బి.చంద్రిక , డా॥కుర్షిద అహ్మద్ బట్ డా॥నవదీప్ గోయల్‌లతో కూడిన బృందానికి ఆయన పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం వారు రెండు బృందాలుగా అన్ని శాఖలను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా శాఖల కార్యక్రమాలు, ప్రత్యేకతలు, పరిశోధనలు, లభించిన అవార్డులు, సంబంధించిన రికార్డులు అన్ని అడిగి తెలుసుకుని క్షుణ్ణంగా పరిశీలించారు. నేనతంగా నిర్మించిన ఇంజనీరింగ్ , సైన్స్ కళాశాలలు, ప్రయోగశాలలను సందర్శించి వివరాలను సేకరించారు, పరీక్షల విభాగం, ఆడిట్ సెల్‌లను కూడా పరిశీలి ంచారు. ఆధ్యాపకులు, బోధనేతర సిబ్బందితో స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్య క్రమాలు అందిరినీ అలరించాయి. కార్యక్రమాలలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి, రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మా కృష్ణారావు, పాలకమండలి సభ్యులు, ఓఎస్‌డి ఆచార్య అల్వాల రవి, డా॥కవిత శ్రీదేవి, ఐక్యూఏసి చైర్మన్ డా॥ఆకుల రవి, డా॥అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సమాచారహక్కు చట్టం హుళ్లక్కేనా....

**...ప్రభుత్వ కార్యాలయాల్లో స.హ.చట్టం బోర్డులెక్కడ..**

**అధికారుల కొత్త నెంబర్లు......ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

చింతపల్లి,24,మే,ప్రభాతవార్త:

సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచారహక్కు. మనం ఏ ఆఫీస్‌లో కాలిడినా కావల్సిన సమాచారం పొందుట దుర్లభంగా ఉండేది. లంచం ఇచ్చుకోనిదే ఫైలు కదలదు. సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లినా పని చేయించుకోవడం కష్టంగా ఉండేది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005న ఈ సమాచార హక్కు చట్టం భారత దేశమంతటా అమలులోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకుని ప్రభుత్వ పనులపై ప్రజలు సమాచారాన్ని పొందవచ్చు. ఇంతకుముందు పార్లమెంటు, లేక విధాన సభ లేక విధాన పరిషత్ సభ్యులకు గల ఈ సౌకర్యాన్ని ఈ చట్టం ద్వారా ప్రజలందరికీ కల్పించింది. ప్రభుత్వ అధికారులు అడగకపోయినా వారంతటవారే విధి విధానాలు, ఉద్యోగుల బాధ్యతలు మొదలైన 17 అంశాల గురించి సమాచారం ఇవ్వాలి. దీని ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సహాయ పౌర సమాచార అధికారి , పౌర సమాచార అధికారి , అప్పిలేట్ అధికారుల పేర్లు ,వారి ఫోన్ నెంబర్లు ప్రజలకు కనిపించేవిధంగా బోర్డు మీద స్పష్టంగా రాసి ఉంచాలి కానీ, కొందరు అధికారులు నిర్లక్ష్యంతో సమాచారహక్కు చట్టాలపై అవగాహన ఉన్నప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలలో బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చింతపల్లి మండల పోలీస్ స్టేషన్‌లో గత 2 సంవత్సరాల కాలంగా సమాచారహక్కు చట్టం బోర్డు, పలు సలహాలు, సూచనల బోర్డులు ఏర్పాటుకు నోచుకోలేదు. పోలీస్ స్టేషన్‌లో ధరఖాస్తు ఇచ్చిన వెంటనే కంప్యూటర్ రశీదు తప్పని సరిగా తీసుకోవాలని, మీరు ఇచ్చిన ధరఖాస్తు పోలీస్‌స్టేషన్‌లో మిమ్మల్ని ఎవరైనా డబ్బులు అడిగినా, ఫిర్యాదుపై రశీదు ఇవ్వకపోయినా, అమర్యాదగా, దురుసుగా ప్రవర్తించినా లేదా న్యాయం జరగలేదని భావించినా వెంటనే మీరు మీప్రాంత ఎస్ఐ,సిఐ,డిఎస్పీ సమాచారం అందించాలని, లేదా వీరి ద్వారా తగు న్యాయం జరగలేదని భావించిన ఎడల జిల్లా పోలీస్ అధికారులకు తగు సాక్ష్యాలతో మెసేజ్ లేదా వాట్సప్ రూపంలో సంప్రదించవచ్చు. ఇట్టి సమాచారం పేర్లు, ఫోన్ నెంబర్లతో ఏర్పాటు చేయాల్సిన బోర్డును, అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో చింతపల్లి మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీస్ యంత్రాంగం నూతన ఫోన్ నెంబర్లు ఏర్పాట్లు చేసినప్పటికీ ఆ నెంబర్లు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ,సిఐ,డిఎస్పీ,ఎస్పీ అడిషనల్ ఎస్పీ ఫోన్ నెంబర్‌ల ఏర్పాటుకు నోచుకోలేదు. దీంతో పూర్తి స్థాయిలో ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. స్టేషన్‌లో న్యాయం జరగకపోతే పై అధికారులకు ఏవిధంగా సమాచారం ఇవ్వాలని, కొత్త నెంబర్లు ఏర్పాటు చేయడంతో పూర్తి స్థాయిలో అందరి వద్ద లభించడంలేదని ప్రజలు వాపోతున్నారు. నెంబర్లు ఏర్పాటు చేసి చట్టాలను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ జిల్లా పోలీస్ అధికారులు స్పందించి పోలీస్ స్టేషన్‌లలో సమాచారహక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.






# ఫార్మా కంపెనీ నిర్మాణాన్ని తక్షణమే ఆపాలి

చండూరు/గట్టుప్పల్,24,మే,ప్రభాతవార్త:

గట్టుప్పల్ మండలంలో ఫార్మాకంపెనీ నిర్మాణాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని గట్టుప్పల్ సిపిఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గట్టుపల టౌన్ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎండి రబ్బాని అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ఫార్మాకంపెనీ వల్ల కాలుష్యం బారిన పడి ప్రజలు అనారోగ్యం బారిన పడతారని, ఇక్కడ సాగుభూములకు తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. ఇప్పటికి ఈ ఫార్మా కంపెనీ వల్ల ఈ ప్రాంతానికిగాని ,ఈ రాష్ట్రానికిగాని ఎలాంటి ప్రయోజనం లేదని, ఇక్కడ ఫార్మా ఉత్పత్తులు వంద శాతం ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారని అన్నారు. ఇక్కడి ప్రజలకు కంపెనీ ఉపయోగపడనప్పుడు ఇక్కడ ఫార్మా కంపెనీ అవసరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజల బాగోగులు ,పర్యావరణ పరిరక్షణకోసం తక్షణమే గట్టుప్పల్‌లో ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీని తక్షణమే మూసివేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఫార్మా కంపెనీకి బదులు ఇతర చేతి వృత్తుల కంపెనీలు ఏర్పాటు చేసి ఉద్యోగ వసతి కల్పించాలని కోరారు. ఫార్మా పెట్టుబడులు భారీగా పెట్టినా ఉద్యోగాలు మాత్రం వంద సంఖ్యలోనే అని అన్నారు. ప్రజల పోరాటాన్ని గుర్తించి ఫార్మాకంపెని ఏర్పాటు నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ శాఖ కార్యదర్శి కర్నాటి సుదాకర్, కర్నాటి వెంకటేష్, పెద్దగాని నరసింహా, పసుపుల చెన్నయ్య, తిరందాసు భిక్షమయ్య, మొద్దు గాలయ్య, నల్లవెల్లి భిక్షం, వడ్డేపల్లి లక్ష్మయ్య, అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి సంతాపం తెలిపి ఆర్థిక సహాయం అందజేసిన యువనేత

నార్కట్‌పల్లి, మే 24 ప్రభాతవార్త



ఇటీవలి అనారోగ్య సమస్యలతో ఆకాల మరణం చెందిన మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చిక్కుళ్ళ శంకరయ్య దశదినకర్మ సందర్భంగా గ్రామానికి చెందిన యువనేత మాదగోని రమేశ్ గౌడ్ శంకరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందేశారు. ఈ సందర్భంగా ఆయన శంకరయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువకులు చిక్కుళ్ళ లింగస్వామి, సతీష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిభిరం

చింతపల్లి,24,మే,ప్రభాతవార్త:



చింతపల్లి మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో పద్మావతి హాస్పిటల్స్ చైర్మన్ రాజవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మాల్ పట్టణంలోని పద్మావతి హాస్పిటల్ వైద్యులచే గ్రామంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి బిపి, షుగర్, టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. శిభిరాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉజ్జిని లక్ష్మణ్‌రావు, మండల యూత్ ప్రెసిడెంట్ ఉజ్జిని నరసింహారావు, నిర్మల్‌రావు, ఎరుకలి మహేష్ గౌడ్, పాయిలు, జనార్ధన్‌రావు, డాక్టర్ సందీప్ కుమార్, డాక్టర్ హుస్సేన్, ఓంకార్, కృష్ణ, శ్రీను, రాము, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయడం హర్షణీయం

రామన్నపేట, మే24 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను విడుదల చేయడం హర్షణీయమని శోభనాద్రిపురం సర్పంచి కాల్య యామినిశ్రవణ్‌కుమార్ బుదవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 2014లో తెంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పంచాయితీ రాజ్ శాఖ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ఇదే కాకుండా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్‌గా చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడంతో ఎన్నో ఏళ్ళ తరబడి ఎదురు చూస్తున్న కాంట్రాక్ట్ కార్యదర్శులకు ఈ ప్రకటన ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. రాభోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆరెస్ సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు, నకిరెకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గెలుపే లక్ష్యంగా పనిచేయనున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

## ఆర్థిక సాహయం అందజేత

చిలుకూరు, మే 24 ప్రభాతవార్త ;

మండలకేంద్రానికి చెందిన టి.యన్.ఎస్.ఫ్ నాయకుడు తలారి పుల్లారావు తల్లి దండ్రులు ఆనారోగ్యంతో బాధపడుతండటంతో తెలుగుదేశం మండల కన్వీనర్ కొండా సోమయ్య ఆధ్వర్యంలో 75 కేజీల బియ్యంను బుధవారం బాదితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి పార్టీ నాయకులు ఎప్పుడు ఆదుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి కొల్లు సత్యనారాయణ, వార్డ్‌నెంబర్ షేక్ మస్తాన్, గుండు వీరబాబు, టి.యన్.ఎస్.ఫ్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్టా నాగరాజు, తలారి జానకిరాములు తెలుగు యువత నాయకులు షేక్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల వరద

**నల్లగొండకు 42, సూర్యాపేట 45 పోస్టుల మంజూరు**

**ఏక కాలంలో 87 పోస్టులమంజూరీతో వైద్యరంగంలో నూతనాధ్యాయం**

**జనరల్ మెడిసిన్,ఆర్థోపెడిక్,పిడియాట్రిక్‌తో వివిధ విభాగాలలో నియామకాలు**

**మంత్రి జగదీష్‌రెడ్డి అభ్యర్దనకు ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూలనిర్ణయం**

*నల్లగొండటౌన్, మే 24 (ప్రభాతవార్త)*

నల్లగొండ,సూర్యాపేట మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.నల్లగొండ మెడికల్ కళాశాలలో 42, సూర్యాపేట మెడికల్ కళాశాలలో 45పోస్టులను తక్షణమే నియమించా లంటూ అధికారికంగా ఉత్తర్వులు వెలు వడ్డాయి. ఏక కాలంలో ఇంత పెద్దఎత్తున నియామకాలు చేపట్టడం ద్వార వైద్య రంగంలో నూతనా ధ్యాయం సృష్టించినట్లైంది. నల్లగొండ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో మొత్తం 42 పోస్టులకు గాను జెనరల్ మెడిసిన్(5) జెనరల్ సర్జన్(6) ఆర్థోపెడిక్(2) పిడియాట్రిక్(4)ఓ. బి. జీ,(8)అనస్థీషియా(7) అనాటమీ(1) పథాలజీ,(1)మైక్రో బయలజీ(1)ఫోరెన్సిక్ మెడిసిన్(1) రేడియో డయాగ్నిస్ (2) బయో కెమిస్ట్రీ (1) కమ్యూనిటీ మెడిసిన్ (1)ట్రాన్స్ ఫ్యుజన్ మెడ్ (1) ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ (1) చొప్పున వివిధ విభాగాలకు కలిపి మొత్తం 42 అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అదే విధంగా సూర్యాపేట



జిల్లా కేంద్రం లోనని మెడికల్ కళాశాలకు మంజూరు అయిన మొత్తం 45 అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు గాను వివిధ విభాగాలకు సంబందించిన వివరాలు యిలా ఉన్నాయి.జెనరల్ మెడిసిన్(5) జెనరల్ సర్జన్(7) ఆర్థోపెడిక్(3) పిడియాట్రిక్(5)ఈ యన్ టి(1) ఓ. బి. జీ,(8)అనస్థీషియా(7) అనాటమీ(1) పథాలజీ,(2)మైక్రో బయలజీ(1)ఫోరెన్సిక్ మెడిసిన్(1) రేడియో డయాగ్నిస్ (3) ఆప్తాల్ (1) కమ్యూనిటీ మెడిసిన్ (1) విభాగాలకు కలిపి మొత్తం 45 అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేసిన సిఫారులకనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. పేద ప్రజలకు వైద్య సేవల విస్తరణకు ఈ నియామకాలు దోహదపడతాయి.

**ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు : మంత్రి జగదీష్ రెడ్డి**

ఇదిలా ఉండగా ఏకకాలంలో నల్లగొండ మెడికల్ కళాశాలకు 87 అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు అనుమతిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల మంత్రి జగదీష్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారంలోకి వచ్చాక విద్య, వైద్య రంగంలో తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులకు ఈ నియామకాలు అద్దం పడుతుందని ఆయన పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాలకు వైద్య సేవల విస్తరణకు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల ప్రక్రియ ఖచ్చితంగా దోహద పడుతుందని ఆయన అన్నారు. పేదలకు ఆధునిక వైద్యం అందుబాటులోకి తేవడమే కాకుండా అందుకు అనుగుణంగా నియామకాలను చేపట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ సామాన్యుడిపై ఉన్న ప్రేమ ను మరోమారు చాటుకున్నారని మంత్రి జగదీష్ రెడ్డి కొనియాడారు.

## మే 27న కేశోరాం సిమెంట్ కార్మికులకు లీగల్ లిటరసీ క్యాంప్

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త)*

మే 27న రలీగల్ లిటరసీ క్యాంప్‌ను కేశోరాం సిమెంట్ కర్మాగారంలో ఉన్న కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ ఎం.అర్చన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బసంతనగర్‌లోని కేశోరాం సిమెంట్ వర్కర్స్ క్లబ్ ప్రాంగణంలో ఈ నెల 27న సాయంత్రం 4గంటలకు లీగల్ లిటరసీ క్యాంప్‌ను ఏర్పాటు చేసామని, ఇందులో కేశోరాం సిమెర్‌లో ఉన్న కార్మికుల హక్కులు, వారి సమస్యలకు చట్ట ప్రకారంగా పరిష్కారం కోసం వారికి సలహాలు ఇవ్వడం జరుగు తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## రేణుక ఎల్లమ్మ పట్నాలు,బోనాల జాతరకు హాజరైన కొప్పుల స్నేహలత

*ఎండపల్లి,(ప్రభాతవార్త) :*



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాలు,బోనాల జాతరకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి సతీమణి,ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల స్నేహలత హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె అమ్మవారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు ప్రజల అందరిపై ఉండాలని మొక్కులు చెల్లించారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు పోడేటి సతీష్‌గౌడ్,ఉపాధ్యాక్షులు గాజుల విజయ్‌గౌడ్,కోశాధికారి బొంగాని తిరుపతిగౌడ్,భారాస పార్టీ రాజారాంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రేండ్ల కృష్ణ,నాయకులు సంగ రమేష్‌యాదవ్,నేరెళ్ల మల్లేష్‌గౌడ్,మండల శ్రీనివాస్, సంతోష్ యాదవ్,తోడేటి తిరుపతిగౌడ్,బొంగాని మల్లయ్య గౌడ్, బొంగాని రాజేశం,తిరుపతి,భూసారపు భీమయ్యగౌడ్,భూసారపు తిరుపతి, గౌడ సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన లారీ

### గడ్డితో సహా లారీ దగ్ధం

*గొల్లపల్లి,(ప్రభాతవార్త) :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేటలో లారీ అగ్ని ప్రమాదానికి గురైంది. మెట్‌పల్లి నుండి మల్లన్నపేటకి ఎండు గడ్డి లోడుతో వస్తున్న లారీకి ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు తగిలి షార్ట్ సర్క్యూ ట్‌తో మంటలు చెలరేగాయి.గడ్డితో సహా లారీ దగ్ధమైంది.వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో ఫైర్ స్టేషన్ సిబ్బంది వచ్చి మంటలార్పారు.

## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త) :*



జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం ఒడ్డెర కాలనీ గ్రామంలో గుట్టపై శ్రీ సీతా రామచంద్రస్వామి,లక్ష్మణస్వామి,హనుమాన్ యంత్ర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి,అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజేశంగౌడ్,సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి జితేందర్‌రావు,గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తలకిందులుగా బిజెపి జెండా

*చందుర్తి, (ప్రభాతవార్త) :*

చందుర్తి మండల కేంద్రంలో బుధవారం జరిగిన బిజెపి పార్టీ కార్యవర్గ సమావేశంలో పార్టీ ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన జెండాలు తలకిందులుగా ఏర్పాటు చేశారు. కార్యకర్తల హడావుడి వల్ల జెండా తలకిందులుగా కనబడటం ఆశ్చర్యపరిచింది. సభావేదిక వద్ద జెండా తలకిందులుగా కట్టిపెట్టడం ఎంతవరకు సమంజసమని పలువురు చర్చించుకుంటున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గొల్లపల్లి మండల నాయకులు

*గొల్లపల్లి,(ప్రభాతవార్త) :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో మహిపాల్-సౌమ్య వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గొల్లపల్లి మండల నాయకులు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గొస్కుల జలేంధర్,చందోళి ప్యాక్స్ చైర్మన్ మాధవరావు,గొల్లపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,ఎఎంసి చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు,ఎఎంసి వైస్ చైర్మన్ కనుకుంట్ల లింగారెడ్డి,సర్పంచ్ నగేష్,గొల్లపల్లి మండల యూత్ అధ్యక్షులు రవీందర్, ధర్మపురి నియోజకవర్గ సీనియర్ యూత్ నాయకులు రామచంద్రరెడ్డి, గొల్లపల్లి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి చేయూత

*ధర్మపురి,(ప్రభాతవార్త) :*

ధర్మపురి మండలం నాగారాం గ్రామానికి చెందిన ఓ నిరుపేద యువతి వివాహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో పాటు



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సనపట్ల దినేష్‌లు రూ.8 వేలు సాయం అందించారు.మండలంలోని నాగారాం గ్రామానికి చెందిన పసుల లావణ్య వివాహం బుధవారం జరగగా లావణ్య తండ్రి గతంలో మరణించగా తల్లి కూలీ పని చేస్తుంది.ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో కొంత అప్పులు చేసి వివాహం నిర్వహించారు.ఇట్టి వివాహానికి తమవంతుగా లక్ష్మణ్‌కుమార్ రూ.5 వేలు,దినేష్ రూ.3 వేలు సాయం అందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు విస్తరణపై రైతులకు అవగాహన సదస్సు

*చందుర్తి, (ప్రభాతవార్త) :*

పంట మార్పిడి విధానంతోనే రైతులకు లాభాలు వస్తాయని ఎంపిపి గంగం స్వరూప మహేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమశాఖ మరియు ప్రియునిక్ ప్రైవేట్ లిమిటెడ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణపై రుద్రంగి రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ గంగం స్వరూప మహేష్, సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్ పాల్గొని మాట్లాడుతూ ఒకేరకం పంటలు వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు కావలసిన సబ్సిడీ డ్రిప్పు సిస్టం మరియు మొక్కలతో పాటు ఆయిల్ ఫామ్ బంధు ద్వారా 4200ల రూపాయలు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తుందన్నారు. అలాగే ఆయిల్ ఫామ్ పంటను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ పంట వేయడంతో పాటు మొక్కల మధ్యలో అంతరపంట కూడా వేసుకోవచ్చని అన్నారు. రైతులు ప్రభుత్వం అందించే సబ్సిడీలను ఉపయోగించుకుంటూ ఆయిల్ ఫామ్ సాగు చేయాలని కోరారు. అనంతరం రుద్రంగిలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న మంచే చిన్న భూమయ్య అనే రైతును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రియునిక్ ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా సూపర్‌వైజర్ రాంబాబు, రైతుబంధు కన్వీనర్ అల్లూరి రాజిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, వార్డు మెంబర్ చెప్యాల గణేష్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

*వెల్గటూర్,(ప్రభాతవార్త) :*

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవ్‌పేట గ్రామానికి చెందిన క్యాతం రాజయ్య పిడుగు పాటుకు,మంచికట్ల నారాయణ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల స్నేహలత బుధవారం పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆమె వెంట ఎంపిపి కునమల్ల లక్ష్మి,ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్,స్థానిక సర్పంచ్ గంగిరెడ్డి లింగమ్మ,రాజేశ్వర్‌రెడ్డి,యేలేటి కృష్ణరెడ్డి,సింహాచలం జగన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం విపరీతంగా పెరిగింది

**రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**




**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా పంట విస్తీర్ణం విపరీతంగా పెరిగిందని, ధాన్యం దిగుబడి బాగా పెరిగిందని, రైతుల వద్ద నుంచి చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం హైద్రాబాద్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, పౌర సరఫరాల కమీషనర్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ధాన్యం కొనుగోలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు అంశంలో జిల్లా కలెక్టర్లు, అధికారులు తీసుకున్న చర్యల కారణంగా గత సంవత్సరం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని అయినప్పటికి క్షేత్రస్థాయిలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత సంవత్సరంలో 4.5లక్షల రైతుల నుంచి 28లక్షల 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం మే 23 నాటికి 6.4లక్షల రైతుల నుంచి 38లక్షల 50వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశామని గత సంవత్సరం కంటే అధికంగా 450 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని మంత్రి తెలిపారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్ట పోవద్దనే ఉద్దేశంతో సిఎం కేసిఆర్ ఆదేశాల మేరకు కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలో రైస్‌మిల్లుల వద్ద ధాన్యం దిగుబడికి స్థల సమస్య ఉందని దీనివల్ల లారీల మూమెంట్, మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి ఆలస్యం అవుతుందని, దీనిని నివారించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఇంటర్మీడియేట్ గోడౌన్లో భద్రపరచాలని, జిల్లాలో ఇంటర్మీడియేట్ గోడౌన్‌లను గుర్తించాలని మంత్రి ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద లోడింగ్, అన్‌లోడింగ్ సమస్య రాకుండా అధిక సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, జిల్లాల వారీగా అవసరమైతే లారీల సంఖ్య పెంచాలని రైతుల వద్ద చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ తడిసిన ధాన్యంను కొనుగోలు చేసి మిల్లర్‌లకు పంపించి ధాన్యం మిల్లింగ్ చేసిన బాయిల్డ్ రైస్ ఎఫ్‌సిఐ తీసుకోవడం లేదు అని తెలియజేశారు. అంతేగాక 130కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉందని సూచించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి సమస్య రాకుండా అలాట్ చేసిన రైస్ మిల్లులు తప్పనిసరిగా ధాన్యం దిగుమతి చేసుకునేలా ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షిస్తున్నామని, రైస్‌మిల్లుల వద్ద స్థల సమస్య ఉంటే ప్రత్యామ్నాయ స్థలాల ఎంపిక చేపడుతామని, ప్రస్తుతానికి రైస్‌మిల్లుల వద్ద అందుబాటులో ఉన్న స్థలంలో ధాన్యం దిగుబడి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వర్‌రావు, డిఆర్‌డిఓ కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నేర సమీక్షా సమావేశం

**పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలని ఆదేశం**

**జిల్లా ఎస్పి కె. అపూర్వరావు**

**కోర్టు తీర్పులతో శిక్షల శాతం పెరిగేలా కృషి చేయాలి**

**నకిలీ విత్తనాల నివారణపై ప్రత్యేక నిఘా**

**విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలు**



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపించి వాటి సంఖ్యను తగ్గించేలా కృషి చేయాలన్నారు. ఇందుకోసం కోర్టులలో న్యాయమూర్తులతో చర్చించి కేసుల పురోగతి, విచారణ విషయాలలో అధికారులంతా చురుకుగా పని చేయాలని సూచించారు. ఇదే సమయంలో కోర్టు కేసులలో శిక్షల శాతం మరింత పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉవయోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. నేర నియంత్రణలో భాగంగా సొసైటీ ఫర్ పబ్లిక్ సేఫ్టీలో భాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో, గ్రామాలలో, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని, ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వలను అరికట్టాలన్నారు. అక్రమ గంజాయి రవాణా, పేకాట, మట్కాలను అరికట్టాలన్నారు. దొంగతనాలు జరగకుండా రాత్రిపూట గస్తి బీట్‌లు, పెట్రోలింగ్ తక్షణ సహాయం అందజేయాలని అన్నారు. వానాకాలం సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా, నకిలీ విత్తనాలు నివారణ పైన నిఘా పెడుతూ రైతులకు నకిలీ విత్తనాలు సరఫరా జరిగి రైతులు నష్టపోక ముందే అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై పి.డి. యాక్ట్ కేసులు నమోదు చేయబడుతాయన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు. మరియు ప్రతిభ కనబరిచే సిబ్బందిని అధికారులను గుర్తించి ప్రతి నెల అధికారులను సిబ్బందిని ప్రోత్సహించే విధంగా రివార్డులు, అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వర్తించి ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించడానికి అందుబాటులో ఉండాలని సూచించారు. మరియు ప్రతి ఒక్కరూ ఫంక్షనల్ వర్టికల్ వారిగా కష్టపడి అంకితభావంతో విధులు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో పలు విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషన్ ఎస్పి కెఆర్‌కె. ప్రసాద్‌రావు, డిఎస్పిలు నరసింహారెడ్డి, వెంకటగిరి, నాగేశ్వర్‌రావు, రమేష్, సిఐలు మరియు ఎస్ఐలు పాల్గొన్నారు.



# వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన సీఎం కెసిఆర్

**ఆరోగ్య తెలంగాణయే ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం**

**రూ. 1.56 కోట్లతో ప్రాధమిక ఆరోగ్య కేంద్ర భవనం నిర్మాణం**



**మునగాల, మే 24 ప్రభాతవార్త :** వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రూ. 1.56 కోట్లతో నిర్మించతలపెట్టిన ప్రాధమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి మంత్రి జగదీష్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారని తెలిపారు. అందులో భాగంగానే పల్లె నుండి పట్నం వరకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు వీలుగా ఎక్కడికక్కడ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అంటేనే చీదరించుకునే స్థాయి నుండి వైద్య సేవలు అంటే సర్కారు ఆసుపత్రిలోనే అనే స్థాయికి చేర్చిన నేత ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఆయన కొనియాడారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మించి వదిలిపెట్టకుండా ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండడంతో తెలంగాణ సమాజం వైద్య సేవలకు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలివస్తున్నారన్నారు. పల్లె నుండి పట్టణంలోని బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసిన ఘనత యావత్ భారతదేశంలో ఒక్క తెలంగాణ రాష్ట్రానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, జడ్పీటీసి నల్లపాటి ప్రమీల శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్, తహసీల్దార్ జవహర్‌లాల్, పంచాయితీరాజ్ డీఈ పాండునాయక్, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మొదటి రోజు సజావుగా జరిగిన...**

## నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడేషన్ కౌన్సిల్ న్యాక్ సభ్యుల సందర్శన



**నల్లగొండ టౌన్, మే 24 ప్రభాతవార్త :** గత ఐదు సంవత్సరాల కార్యకలాపాలను అంచనా వేసి విశ్వవిద్యాలయ అభివృద్ధి ఆధారంగా గ్రేడును ప్రకటించేందుకు న్యాక్ రెండవ విడత అంచనా కార్యక్రమాన్ని అట్టహాసంగా మహాత్మ గాంధీ యూనిర్సిటీ ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రక్రియకు డాక్టర్ కృష్ణన్ భాస్కర్ అధ్యక్షులుగా డాక్టర్ అమితా రాణి కోఆర్డినేటర్‌గా డాక్టర్ కెబి చంద్రిక, డాక్టర్ కుర్షిద్ అహ్మద్ భట్, డాక్టర్ నవదీప్ గోయల్ బృందం పరిశీలించనున్నారు. ముందుగా సభ్యులకు ఎన్‌సిపి క్యాడేట్‌లు గన్ సెల్యూట్‌తో స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ సంప్రదాయక కోలాటంతో ఆహ్వానం పలికారు. అనంతరం సభ్యులు మహాత్మ గాంధీకి నివాళులర్పించారు. మొదటి రోజు ప్రారంభ కార్యక్రమంగా విసి గోపాల్‌రెడ్డి ఐదు విద్యా సంవత్సరాల అభివృద్ధి, విద్యా కార్యకలాపాలను పవర్ పాయింట్ ద్వారా సభ్యులకు వివరించారు. అనంతర రెండు బృందాలుగా అన్ని శాఖలను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత ఐదు విద్యా సంవత్సరాల్లో శాఖ నిర్వహించిన కార్యక్రమాలు, ప్రత్యేకతలు, పరిశోధనలు, అవార్డులు, ఆయా శాఖల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఇంజనీరింగ్ కళాశాల, సైన్స్ కళాశాల, ప్రయోగశాలలు, పరిశోధనలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎగ్జామినేషన్ సెల్, ఆడిట్ సెల్‌ను పరిశీలించి అనంతరం అధ్యాపకులు, భోదనేతర సిబ్బందితో విశ్వవిద్యాలయ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి, రిజిస్ట్రార్ తుమ్మ కృష్ణారావు, పాలకమండలి సభ్యులు ఓఎస్‌డి ఆచార్య అల్వాల రవి, డాక్టర్ కవిత, శ్రీదేవి, ఆకుల రవి, డాక్టర్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.